

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

నా పోరాటం వ్యక్తులపై కాదు.. సమస్యలపై. నేను ఉండే ఇంటిపైన కూడా దాడులు చేస్తున్నారు. కేసులకు భయపడి బయటకు రాకుంటే ప్రజలకే నష్టం. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా పోరాటం చేయాలి. లేకుంటే మన మరణశాసనం మనమే రాసుకున్నట్లే. నా వల్ల ప్రజలకు ఏం మేలు జరుగుతుందనే ఎప్పుడూ ఆలోచిస్తా. రేపటి ఎన్నికల్లో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఆలోచించాలి. పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవిత ఆశయం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

ఎన్ని సీట్లు మార్చినా వైసీపీ మునిగిపోయే నావే

2024లో జగన్ సీఎంగా ఉండరు: లోకేష్



4

కాకాణి కనుసన్నల్లో రూ.1000 కోట్ల భూకుంభకోణం: సోమిరెడ్డి

6

# బీసీల అభివృద్ధే నా మొదటి ప్రాధాన్యత



- జీసీ నాయకత్వాన్ని తయారు చేసే ఫ్యాక్టరీ టీడీపీ
- బీసీల వల్లనే నాకింత గుర్తింపు
- జగన్ పాలనలో బాగుపడింది ఆ నలుగురు రెడ్లే
- పన్నులతో బలహీన వర్గాలను పీడిస్తున్న వైసీపీ సర్కార్
- బటన్ నొక్కుతున్నా అంటున్నాడు.. బొక్కుడు విషయం మాత్రం చెప్పడు

2

## జయహో బీసీ వర్క్‌షాపులో చంద్రబాబు



జయహో బీసీ ప్రచార రథాలను ప్రారంభించిన టీడీపీ అధినేత

### పెత్తందారు జగన్‌రెడ్డిని ఓడిస్తేనే బీసీల అభ్యున్నతి



- చంద్రబాబుతోనే బీసీలకు మరింత అభివృద్ధి
- బీసీల్ని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రోత్సహించిన ఎన్టీఆర్
- జయహో బీసీ వర్క్‌షాపులో యనమల రామకృష్ణుడు

4

### అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో గుండెపగిలిన మృతుల కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేత
- భవిష్యత్తులోనూ పార్టీ అండగా ఉంటుందని హామీ
- దారిపొడవునా నీరాజనాలు పట్టిన శ్రీకాకుళం జిల్లా ప్రజలు



3,4

### రానున్నది కార్యకర్తల ప్రభుత్వం



- కష్టపడిన వారికి కచ్చితంగా పదవులు
- 160 సీట్లుకి పైగా గెలుపు తథ్యం
- జయహో బీసీ వర్క్‌షాపులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

4

### బీసీ ద్రోహి జగన్‌రెడ్డిని ఇంటికి పంపాలి

- రానున్న వంద రోజులు కష్టపడండి
- చంద్రబాబును తిరిగి సీఎంగా చూడాలి
- జయహో బీసీ వర్క్‌షాపులో టీడీపీ నేతలు కొల్లు, కాలవ, పితాని, తదితరుల పిలుపు

5

### నేడు కనిగిరిలో 'రా.. కదలిరా' తొలి సభ

*హాజరుకానున్న చంద్రబాబు*

అమరావతి: రాష్ట్రంలోని జగన్ అరాచక పాలనపై ప్రజలను చైతన్యం చేసేందుకు 'రా..కదలిరా'పేరిట టీడీపీ-జనసేన సంయుక్తంగా నిర్వహించనున్న బహిరంగసభల్లో తొలిసభ శుక్రవారం ప్రకాశం జిల్లా కనిగిరిలో జరగనుంది. దీనికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హాజరు కానున్నారు. చంద్రబాబు ఉండవల్లిలోని నివాసం నుండి మధ్యాహ్నం 2.45 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 3.45గంటలకు కనిగిరి పట్టణపరిధిలోని కొత్తూరు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుండిసాయంత్రం 4 గంటలకు వెలుగొండ సాధన ప్రాంగణం పేరిట ఏర్పాటుచేసిన సభాస్థలికి చేరుకుంటారు. బహిరంగసభ అనంతరం సాయంత్రం 6.15 గంటలకు కనిగిరి టీడీపీ ఆఫీసుకు వెళతారు. రాత్రికి కనిగిరిలోనే బస చేస్తారు. శనివారం ఉదయం 10.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 11.25గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని, తన నివాసానికి వెళతారు.

### జగన్మోసంతో అంధకారమైన యువత భవిత!

- 2.30 లక్షల ప్రభుత్వోద్యాల భర్తీ ఏమైంది?
- జాబ్‌క్యాలెండర్‌పై మాట తప్పుడు మడమతిప్పుడు



3

- జగన్‌రెడ్డి మాటలు - నీటిమీద రాతలు - 6

చైతన్యరథం

# బీసీల అభివృద్ధే నా మొదటి ప్రాధాన్యత

## జయహో బీసీ వర్క్‌షాపులో చంద్రబాబు

- బీసీ నాయకత్వాన్ని తయారు చేసే ఫ్యాక్టరీ టీడీపీ
- బీసీల వల్లనే నాకింత గుర్తింపు
- జగన్ పాలనలో బాగుపడింది ఆ నలుగురు రెడ్లే
- పన్నులతో బలహీన వర్గాలను పీడిస్తున్న వైసీపీ సర్కార్
- బటన్ నొక్కుతున్నా అంటున్నాడు.. బొక్కుడు విషయం మాత్రం చెప్పడు
- జయహో బీసీ ప్రచార రథాలను ప్రారంభించిన టీడీపీ అధినేత



అమరావతి, చైతన్యరథం: రాష్ట్రంలో పేదరిక నిర్మూలన తన ధ్యేయమని, రానున్న 20ఏళ్లలో తెలుగు జాతి ప్రపంచంలోనే మేటిగా తయారు కావాలనే లక్ష్యంతో పీ4(పబ్లిక్, ప్రయివేట్, పీపుల్స్, పార్టిసిపేషన్) లక్ష్యాలను రూపొందిందామని, ఈ అభివృద్ధిలో కూడా వెనకబడిన వర్గాలను ముందు వరుసలోకి తీసుకురావడమే తన మొదటి ప్రాధాన్యత అని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ బీసీ ఫెడరేషన్ అధ్వర్యంలో జరిగిన జయహో బీసీ వర్క్‌షాపులో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జనాభాలో సగభాగంగా ఉన్న బీసీలను అన్ని రంగాల్లోనూ వారికి సగం వాటా కల్పించేలా, ఆయా రంగాల్లో వారిని ముందు భాగాన నిలిపేందుకు తాను బాధ్యత తీసుకుంటానని చెప్పారు. బీసీల్లో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడమే కాక వారికి రాజకీయ అధికారాలను కూడా కల్పించింది కూడా టీడీపీనేనని చెప్పారు. బీసీల నాయకత్వాన్ని తయారు చేసే ఫ్యాక్టరీ, యూనివర్శిటీ తెలుగుదేశం పార్టీనని చెప్పారు. టీడీపీ ఏర్పాటు చేసిన నాటి నుండి బీసీలు పార్టీకి అండదండగా ఉన్నారని, ప్రాణాలను ఫణంగా పెట్టి పార్టీని రక్షించుకున్నారని, వారి రుణం తాను ఎన్నటికీ తీర్చుకోలేనని అన్నారు. తనకు ఇంత గుర్తింపు రావడానికి కూడా బీసీలే ప్రధాన కారణమని, రానున్న ఎన్నికల్లోనూ బీసీలకు వీలైనన్నీ ఎక్కువ ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు ఇస్తానని చెప్పారు. బీసీలకు రాజకీయ నాయకులుగా తాను అవకాశాలు ఇస్తానని, కానీ దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది బీసీలేనని అన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం ప్రతి రంగంలో 50శాతం అవకాశాలను బీసీలకు కల్పిస్తామని, అది సాధ్యం కావాలంటే బీసీల కన్సాలిడేషన్ జరగాల్సిన అవసరం ఉందని, జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీ నేతలంతా తమ ప్రాంతాలకు వెళ్లి ఇతర బీసీలనందరినీ ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు చెప్పారు.

### బీసీలపై కక్ష కట్టినట్లుగా జగన్ పాలన

జగన్ పాలనలో బీసీలకు ఎటువంటి ప్రయోజనం జరగకపోగా నష్టం జరిగింది. బీసీలపై కక్ష కట్టినట్లు వ్యవహరించారు. టీడీపీ ప్రభుత్వం అమలుచేసిన అన్ని రకాల పథకాలను రద్దుచేశారు. జగన్ పాలనలో నలుగురు రెడ్లు మాత్రమే బాగుపడ్డారు. పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జలరామకృష్ణా రెడ్డి మాత్రమే బాగుపడ్డారు. రాష్ట్రంలో ఉన్న సంపదకు సమానంగా దాదాపు 13 లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారు. ఈ అప్పు అంతా రాష్ట్ర ప్రజలే కట్టాలి. రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న బీసీలు ఈ అప్పులో సగ భాగం అంటే 6.5 లక్షల కోట్ల రూపాయలను కట్టాల్సి ఉంటుంది. ఈ అప్పులు తీర్చేందుకు కోసమనే ఇప్పటికే ప్రజలపై మోయలేని పన్నుల భారాన్ని మోపారు. మళ్లీ జగన్‌కు అధికారాన్ని అప్పగిస్తే పన్నుల వాతలతో బలహీన వర్గాల రక్తం తాగుతాడు. అన్నింటిపైనా పన్నులు పెంచుకుంటూ పోతున్నాడు. చివరకు చెత్తపైన కూడా పన్నేసిన చెత్త ముఖ్యమంత్రి ఈ జగన్‌రెడ్డి అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### రిజర్వేషన్ల కోతతో బీసీలకు అన్యాయం

స్థానిక సంస్థల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు ఎన్టీఆర్ ప్రవేశపెడితే దాన్ని 34శాతానికి నేను పెంచాను.. లక్షల మందిని నాయకులుగా తయారు చేశాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక 34శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించింది. దీంతో 16,500 మంది బీసీలు పదవులు కోల్పోయారు. వెనకబడిన వర్గాలను దేశంలో పైకి తీసుకురావడానికి ఆలోచించింది పూలే అయితే.. దాన్ని ఆచరించిన వ్యక్తి ఎన్టీఆర్. నేనొచ్చాక బీసీలను ఆర్థికంగా ఏవిధంగా పైకి తీసుకురావాలో ఆలోచించాను. వడ్డెరలకు ఎన్టీఆర్ క్వారీలను కేటాయించారు. రజకుల కోసం ప్రత్యేకంగా దోబీఘాట్లు కట్టించి ఆధునీకరణకు నాంది పలికాం. బీసీలకు చేయూతనిచ్చేందుకు సమైక్యాంధ్రలోనే ఆదరణ పథకం ప్రవేశపెట్టాం. ఆధునిక పనిముట్లు అందించాం..వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి లక్షల మందికి 90శాతం సబ్సిడీతో పరికరాలు అందించాం. 5 లక్షల మందికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాం. కానీ నాలుగున్నరేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదు. రాష్ట్రంలోని 125బీసీ కులాలకు ఆర్థిక సాయం చేసింది టీడీపీనే. బీసీలకు వృత్తుల వారీగా ఇవ్వాలనుకుని తెచ్చిన పరికరాలను ఈ ప్రభుత్వం గోడౌన్లలో తుప్పు పట్టిస్తోంది. ఆదరణ పనిముట్లు మీకు ఇవ్వడానికి ఈ ముఖ్యమంత్రికి మనసు రావడం లేదు. తుప్పు పట్టించడానికైనా సిద్ధపడ్డారు తప్పబీసీలకు ఇవ్వడానికి మాత్రం చేతులు రావడం లేదు. కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. అవి నాలుక గీసుకోవడానికి కూడా పనికి రావని చంద్రబాబు విమర్శించారు.

### సాధికార యాత్ర చేసే నైతిక హక్కు ఎక్కడిది?

బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.37 వేల కోట్లు ఖర్చు చేశాం. ఎన్నికల ముందు జగన్ తాను అధికారంలోకి వస్తే బీసీలకు ఏడాదికి రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తానన్నాడు..ఒక్క రూపాయి అయినా బీసీలకు ఖర్చు చేశాడా. ఏడాదికి రూ.15 వేల కోట్లు ఇస్తానని చెప్పి, ఇవ్వకుండా సాధికార యాత్ర చేసే హక్కు ఎవరిచ్చారు. రూ.75 వేల కోట్లు బీసీలకు జగన్ అప్పు ఉన్నాడు. అవి ఖర్చు చేసిన తర్వాత ఓట్లు అడగాలి. తాను మాట తప్పననే సీఎం బీసీలకు ఎక్కడ న్యాయం చేశాడు. మన ప్రభుత్వం పెళ్లి కానుక రూ.35 వేలు ఇస్తే నేనొచ్చి రూ.50వేలు ఇస్తా అని జగన్ అన్నాడు. దాన్ని వదిలేశాడు. బెస్ట్ అవెయిలబుల్ స్కూళ్లు, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య రద్దు చేశాడు. మనం కట్టిన బీసీ భవనాలు పూర్తి చేయలేనోడు మూడు రాజధానులు కడతాడా. మూడు రాజధానుల ముచ్చట కూడా తీరిపోయింది. ఎన్ఎఫ్‌బీ ద్వారా సబ్సిడీలు రద్దు చేశాడు. చంద్రన్న బీమా రద్దు చేశాడు. మత్స్యకారుల పాలిట శాపంగా 217జీవో తెచ్చి ఇష్టం వచ్చిన వాళ్లకు సొసైటీలు అంటూ చెరువులు అప్పగించారు. మత్స్యకారులకు చేప పిల్లల పెంపకానికి అందించే సాయాన్ని సైతం విస్మరించాడని చంద్రబాబు ఆరోపించారు.

### రూ.10 ఇచ్చి.. 100 కొట్టేయడం సంక్షేమమా.?

పది రూపాయలు చేతిలో పెట్టి వంద రూపాయలు దోచుకుంటూ దానకర్ణుడిలా జగన్ చంకలు గుద్దుకుంటున్నాడు. ఆదాయం పెరిగి..ఖర్చులు తగ్గించడమే సంపద సృష్టి. నేను బటన్ నొక్కుతున్నా అంటున్నాడు. బొక్కుడు విషయం మాత్రం చెప్పడు. సాయంత్రానికి తనకెంత ఆదాయంవచ్చిందో చూసుకుంటున్నాడు తప్ప ప్రజలకు ఏం మేలు జరిగిందో ఆలోచించడు. రైతు, కార్మికుడు, నిరుద్యోగి, ఎవ్వరికైనా జగన్ పాలనలో మేలు జరిగిందా. పైగా రూ.13లక్షల కోట్లు అప్పులు చేసి కూర్చున్నాడని చంద్రబాబు తప్పుబట్టారు.

### అవినీతి రెడ్ల ఎమ్మెల్యేలకు ట్రాన్స్‌ఫర్లు ఎందుకు లేవు?

38 మంది ఎమ్మెల్యేలను మార్చాడంట..ట్రాన్స్‌ఫర్లు చేశాడంట. మనింట్లో చెత్త ఇక్కడ ఉండకూడదు కానీ పక్కింట్లో ఉండాలంట. మార్చిన 38 మందిలో 25 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారు. ఎందుకంటే వారు చులకన కాబట్టి. బియ్యపురెడ్డిని, పెద్దిరెడ్డిని, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిని ఎందుకు మార్చలేదు.? బట్టలిప్పిన(గోరంట్ల మాధవ్) అతన్ని కూడా ఎక్కడికి పంపాడో అర్థంకాలేదు. ఒక నాయకున్ని తయారు చేయడం కష్టం.. కానీ ఆ నాయకున్ని దీర్ఘకాలికంగా సమాజానికి ఉపయోగ పడేలా తీర్చిదిద్దడం పార్టీల బాధ్యత. 42ఏళ్లుగా యనమల రామకృష్ణుడు పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నా. టీడీపీలో ఎదిగిన ఎర్రన్నాయుడు కేంద్రంలో మంత్రిగా కూడా చేశారని చంద్రబాబు గుర్తు చేశారు.

### బీసీల జోలికొస్తే ఆ రోజే వారి పని పడతాం

వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 300మంది బీసీలను పొట్టనబెట్టుకున్నారు. టీడీపీకి చెందిన 74 మంది బీసీ కార్యకర్తలను దారుణంగా చంపేశారు. ఒక్క పల్నాడులోనే 16 మందిని చంపారు. మాచర్లలో జై జగన్ అని అంటే వదిలేస్తామని చంద్రయ్యను బెదిరిస్తే ప్రాణంపోయినా అనను అంటే గొంతుకోసి ప్రాణాలు తీశారు. నా కుటుంబ సభ్యుడిని కోల్పోయానని బాధపడ్డా... చంద్రయ్య పాడెమోశాను. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అవినీతి, అరాచకంపై పోరాడిన నందం సుబ్బయ్య చంపేశారు..ఆ ఎమ్మెల్యేను ఎందుకు మార్చలేదు.. ఎందుకు మార్చలేవు. మిగతావాళ్లు అయితే మార్చేవాడు. బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తాం.. నా బీసీల జోలికి వస్తే ఆ రోజే వారి పనిపడతామని చంద్రబాబు హెచ్చరించారు.

### జయహో బీసీ ప్రచార రథాలు ప్రారంభం

జయహో బీసీ ప్రచార రథాలను పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. 25 పార్లమెంట్లుకు గాను ఒక్కో పార్లమెంట్‌కు 2రథాల చొప్పున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో బీసీ నేతలు పర్యటించి బీసీలకు టీడీపీ గతంలో ఏం చేసింది.. మళ్లీ అధికారంలోకి రాగానే ఏం చేయబోతోంది.. బీసీలకు జగన్ చేసిన అన్యాయాన్ని గురించి క్షేత్రస్థాయిలో వివరించనున్నారు. మొదట మండల స్థాయిలో మీటింగ్‌లు నిర్వహిస్తారు. టీడీపీ నేతలతోపాటు అన్ని బీసీ కులాలకు చెందిన నేతలు, బీసీల్లో పలుకుబడి కలిగిన నేతలతో సమావేశం ఏర్పాటుచేసి విషయాలను వివరిస్తారు. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో ఐదు నుండి 10వేల మంది బీసీలతో సభలు నిర్వహిస్తారు. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో బీసీ జయహో సభను నిర్వహించి బీసీ డిక్లరేషన్‌ను విడుదలచేస్తారు. 40రోజుల పాటు బీసీ జయహో కార్యక్రమం జరగనుంది.





చైతన్యరథం

# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

## బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా

- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో గుండెపగిలిన మృతుల కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందజేత
- భవిష్యత్తులోనూ పార్టీ అండగా ఉంటుందని హామీ
- దారిపొడవునా నీరాజనాలు పట్టిన శ్రీకాకుళం జిల్లా ప్రజలు



శ్రీకాకుళం: టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర గురువారం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ముగిసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్తాపానికి గురై మరణించిన వారి కుటుంబసభ్యులను భువనేశ్వరి పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల, పాలకొండ, ఆముదాలవలస నియోజకవర్గాల్లో ఆరు బాధిత కుటుంబాలను భువనేశ్వరి కలిశారు. ఎన్ని కష్టాలు వచ్చినప్పటికీ టీడీపీ ని అంటిపెట్టుకుని ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకునే బాధ్యత పార్టీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్దను, బాధ్యులను కోల్పోతే



కలిగే బాధను తట్టుకోవటం కష్టమేనని, ఆ కుటుంబాలకు కలిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో తీర్చలేకపోయినప్పటికీ, ఆయా కుటుంబాలకు అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భువనేశ్వరి హామీ ఇచ్చారు.

రాజాంలోని జీఎంఆర్ విడిది కేంద్రం వద్ద బయలుదేరిన భువనేశ్వరి మొదటగా ఎచ్చెర్ల నియోజకవర్గం, జి.సిగడాం మండలం, దేవలపేట గ్రామం వెళ్లారు. గతేడాది అక్టోబర్ 4న గుండెపోటుతో మరణించిన పార్టీ కార్యకర్త కంచరన అసిరినాయుడు(55) కుటుంబాన్ని కలుసుకున్నారు. అసిరినాయుడు భార్య అరుణకుమారి, కుమారులు అఖిల్, అభిషేక్ లతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం పాలకొండ నియోజకవర్గం భామిని మండలం, బిల్లుమడ గ్రామంలో బర్రి విశ్వనాథం(57) కుటుంబాన్ని పరామర్శించారు. విశ్వనాథం భార్య వనజాక్షి, కుమారుడు శివశశాంక్, కుమార్తె గౌతమితో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏ అవసరమొచ్చినా పార్టీ అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తుందని ధైర్యం చెప్పారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు.

(మిగతా వివరాలు 4వ పేజీలో)







### జగన్మోసంతో అంధకారమైన

# యువత భవిత!

**2.30 లక్షల ప్రభుత్వోద్యోగాల భర్తీ ఏమైంది? - జాబ్ క్యాలెండర్ పై మాటతప్పుడు మడమతిప్పుడు**

## జగన్‌రెడ్డి మాటలు - నీటిమీద రాతలు - 6

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి) రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో యువత తీవ్రంగా దగాపడ్డారు. జగన్మోసం కారణంగా తీవ్ర నిరాశ, నిస్పృహల్లో మునిగిపోయిన గత నాలుగున్నరేళ్లలో రోజుకొకరు చొప్పున ఆత్మహత్య చేసుకుంటున్నా దున్నపోతు ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు.. ఎన్నికలకు ముందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30లక్షల ప్రభుత్వ ఉద్యగాలు భర్తీచేస్తానని, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న సిఎం... మాటతప్పి, మడమతిప్పారు. యువత స్వయం ఉపాధికి గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నింటినీ రద్దుచేశారు. బతుకు భారమై భవిత శూన్యంగా మారిన యువత ఏం చేయాలో పాలుపోక పలు వురు గంజాయి, మత్తుపదార్థాలకు బానిసలుగా మారిపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. దేశం మొత్తమ్మీద అత్యధి కంగా చదువుకున్న నిరుద్యోగ యువత ఏపీలోనే ఉండటం జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనకు అద్దం పడుతోంది. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న ముఖ్యమంత్రి... కేసుల మాఫీ కోసం కేంద్రం వద్ద మోకరిల్లుతూ ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టారు. మరో వైపు డ్వాక్రా మహిళలను కూడా జగన్ దారుణంగా మోసం చేశారు. డ్వాక్రా మహిళలకు చెందిన రూ.2,500 కోట్ల అభయహస్తం నిధులను వారికి తెలియకుండా దారిమళ్లించి అన్యాయం చేశారు. దశలవారీగా మద్యనిషేధం చేసిన తర్వాతే మహిళలను ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్... జె-బ్రాండ్ల పేరుతో కల్తీ మద్యాన్ని విక్రయి స్తూ అక్కచెల్లెమ్మల మెడల్లో పుస్తెలు తెంచుతు న్నాడు. అధికారంలోకి వచ్చాక అవ్వతాతలకు పెన్షన్ రూ.3 వేలు చేస్తానని చెప్పిన సిఎం... వాయిదాల పద్ధతిలో పెంచి ప్రతి లబ్ధిదారుడికి రూ.33,500లు ఎగ్గొట్టాడు. ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు కట్టిస్తామని చెప్పిన జగన్... పేదల సెంటుపట్టా పేరుతో పనికిరాని స్థలాలు అంట గట్టి రూ.7వేల కోట్లు కొట్టేశాడు. 30లక్షల ఇళ్లు కట్టిస్తానని చెప్పి పదోవంతు కూడా పూర్తిచేయలేకపోయారు. గత ప్రభుత్వ హయాంలో 90శాతం పూర్తిచేసిన 2.62లక్షల టిడ్కో ఇళ్లను మిగిలిన పదిశాతం పూర్తిచేసి ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.




| క్రసం. | జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ | అమలు స్థితి |
|---|---|---|
| 135. | ప్రత్యేక హోదా సాధన ద్వారా ఉద్యోగాల విప్లవం తీసుకొస్తా | అమలు కాలేదు |
| 136. | ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం ద్వారా పదిమంది యువతకి ఉద్యోగాలు ఇస్తాం. | అమలైంది |
| 137. | గ్రామ, వార్డు వాలంటీర్‌లను నియమిస్తాం. | అమలైంది |
| 138. | ఇంటివద్దకే పథకాలన్నీ డోర్ డెలివరీ చేస్తాం. | పాక్షికంగా అమలు |
| 139. | పథకాల సమస్యలేమైనా 72 గంటల్లో గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిష్కరిస్తాం. | అమలు కాలేదు |
| 140. | రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. | అమలు కాలేదు |
| 141. | ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తాం. | అమలు కాలేదు |
| 142. | పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా బిల్లు తీసుకొస్తాం. | పాక్షికంగా అమలు |
| 143. | జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తాం. | అమలు కాలేదు |
| 144. | గవర్నమెంటు కాంట్రాక్టులు అన్నీ నిరుద్యోగ యువతకే ఇచ్చేట్టుగా చట్టాన్ని తెస్తాం. | అమలు కాలేదు |
| 145. | కార్లు, బస్సులు, ఇతరత్రా వాహనాలు, పరికరాలు కొనేందుకు సబ్సిడీ ఇస్తాం. | అమలు కాలేదు |
| | **డ్వాక్రా - ఆసరా** | |
| 146. | అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల రుణాలను నాలుగు దఫాలుగా వారి చేతికే అందిస్తాం. | పాక్షికంగా అమలు |
| 147. | మళ్లీ సున్నా వడ్డీ రుణాల విప్లవం తెస్తాం. | పాక్షికంగా అమలు |
| 148. | ఆ వడ్డీ డబ్బు ప్రభుత్వమే బ్యాంకులకు కడతాం. | పాక్షికంగా అమలు |
| | **మద్య నిషేధం** | |
| 149. | దశలవారీగా మద్యాన్ని నిషేధించి మద్యాన్ని 5 స్టార్ హోటల్స్‌కి మాత్రమే పరిమితం చేస్తాం... ఆ తరువాతే ఓట్లడుగుతా. | అమలు కాలేదు |
| | **అగ్రిగోల్డ్** | |
| 150. | అగ్రిగోల్డ్ బాధితులకు రూ.1,150 కోట్లు కేటాయిస్తాం. | పాక్షికంగా అమలు |
| 151. | 13 లక్షల మంది బాధితులకు వెంటనే మేలు చేస్తాం. | అమలు కాలేదు |
| 152. | మిగిలిన వారికి త్వరితగతిన పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేస్తాం. | అమలు కాలేదు |
| | **యాదవ సంక్షేమం** | |
| 153. | తిరుమలలో శ్రీవారి గర్భగుడి తలుపులు సన్నిధి గొల్లలు తెరిచే సాంప్రదాయం పునరుద్ధరిస్తాం. | అమలైంది |
| 154. | గొర్రెల కాపరులకు, చనిపోయిన ప్రతి గొర్రెకు రూ.6వేల బీమా అందిస్తాం. | అమలు కాలేదు |
| | **పెన్షన్** | |
| 155. | పింఛన్ల అర్హత వయసు 65నుంచి 60కి తగ్గిస్తాం. పెన్షన్‌ను రూ.3వేలు చేస్తా. | పాక్షికంగా అమలు |
| 156. | వికలాంగులకు పింఛన్ రూ.మూడు వేలు ఇస్తాం. | అమలైంది |
| | **ఫీజు రీయింబర్స్ మెంట్** | |
| 157. | పేదవారి చదువుకు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తాం. | పాక్షికంగా అమలు |
| 158. | వసతి, భోజనం కోసం అదనంగా ఏటా రూ.20 వేలు అందిస్తాం. | పాక్షికంగా అమలు |
| | **గృహ నిర్మాణం** | |
| 159. | ఇల్లు లేని పేదలందరికీ పక్కా ఇల్లు కట్టిస్తాం. | అమలు కాలేదు |
| 160. | ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. | పాక్షికంగా అమలు. |
| 161. | ఇల్లు ఇచ్చే రోజున ఆ ఇంట్లోని అక్కచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ చేయిస్తా. | పాక్షికంగా అమలు |
| 162. | అదే ఇంటి మీద పావలా వడ్డీకే రుణం వచ్చేట్టుగా బ్యాంకులతో మాట్లాడుతాం | అమలు కాలేదు |
| | **అర్బన్ హౌసింగ్** | |
| 163. | పట్టణ గృహనిర్మాణ పథకం కింద రుణ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. | అమలు కాలేదు |

చైతన్యరథం

# రానున్నది కార్యకర్తల ప్రభుత్వం

- కష్టపడిన వారికి కచ్చితంగా పదవులు
- 160 సీట్లుకి పైగా గెలుపు తథ్యం
- జయహెూ బీసీ వర్క్‌షాపులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

అమరావతి, చైతన్యరథం: 2024 ఎన్నికల్లో 160 స్థానాలకు పైగానే టీడీపీ-జనసేన కూటమి గెలవబోతోందని, జగన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈసారి కొత్త తరహా ప్రభుత్వ పాలనను చూస్తారని, రానున్నది కార్యకర్తల ప్రభుత్వమని, కార్యకర్తలే ముందుండి ప్రభుత్వాన్ని నడుపుతారన్నారు. కష్టపడి పని చేసిన వారికి కచ్చితంగా ఈసారి పదవులు లభిస్తాయని, టెక్నాలజీ సహాయంతో ఇప్పటికే కష్టపడి పనిచేసే కార్యకర్తలు, నాయకులను గుర్తిస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జయహెూ బీసీ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. బీసీలు టీడీపీ వెంట ఉన్నారనే అక్కసుతో జగన్ రెడ్డి దండయాత్ర చేస్తున్నాడు. బీసీలను రాజకీయంగా అణగతొక్కేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 34 నుంచి 24 శాతానికి తగ్గించిన జగన్ రెడ్డి పెద్ద దగాకోరు. జగన్ రెడ్డి ఇచ్చిన కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఎందుకూ పనికిరావు. కార్పొరేషన్ల ద్వారా బడుగుల్లో ఒక్కరికైనా రుణం ఇచ్చినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటాను. మంత్రి చెల్లుబోయిన వేణు...జగన్ చిన్నాన్న సుబ్బారెడ్డి పాదాల దగ్గర కూర్చుని బలహీన వర్గాల పరువు తీశాడు. కోడిగుడ్డు అమర్నాథ్ కు టికెట్ కూడా ఇవ్వలేదు. రాష్ట్రం నలుదిక్కులనూ విజయసాయి, వేమిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డి , సజ్జలకు జగన్ రాసిచ్చాడు. జగన్ రెడ్డి తన సొంత సామాజిక వర్గానికే ఎమ్మెల్యే , ఎంపీ టికెట్లు ఇస్తూ బడుగు, బలహీన వర్గాలను అణగతొక్కుతున్నాడు. సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లింపు, ఆదరణ పథకాలను రద్దు చేసిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డి. ఆయన అరాచక పాలనపై ప్రశ్నించినందుకు నన్ను 75 రోజులు జైల్లో పెట్టాడు. యనమల, అయ్యన్న సహా ఎందరో నేతలపై అక్రమ కేసులు బనాయించి వేధించిన జగన్ రెడ్డిని సాగనంపాల్సిందే. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే తమ బతుకులు బాగుపడతాయని ప్రజలు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారందరికీ అవకాశాలు కల్పిస్తాం. జగన్ రెడ్డి పాలనలో బీసీలకు జరిగిన అన్యాయంపై క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తాం. ప్రతి పార్లమెంటు పరిధిలో జయహెూ బీసీ సభలు పెడతాం. చంద్రబాబు, లోకేష్ ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



# పెత్తందారు జగన్‌రెడ్డిని ఓడిస్తేనే బీసీల అభ్యున్నతి

- చంద్రబాబుతోనే బీసీలకు మరింత అభివృద్ధి
- బీసీల్ని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రోత్సహించిన ఎన్టీఆర్
- జయహెూ బీసీ వర్క్‌షాపులో యనమల రామకృష్ణుడు

అమరావతి, చైతన్యరథం: టీడీపీ ఆవిర్భావం తర్వాత బీసీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థి కంగా అభివృద్ధి సాధించారని, కానీ పెత్తందారీ జగన్‌రెడ్డి పాలనలో బీసీలకు ఎన్నడూ జరగనంత అన్యాయం జరుగుతోందని, జగన్‌రెడ్డిని ఓడిస్తేనే బీసీల అభ్యున్నతి సాధ్యమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు యన మల రామకృష్ణుడు ఉద్ఘాటించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జయహెూ బీసీ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ టీడీపీ పుట్టిందే బీసీల కోసం అన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టకముందు బీసీల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ ఎదుగుదల లేదు. టీడీపీ ఏర్పడక ముందు బీసీలు పెత్తందారీ విధానానికి లోనయ్యేవారు. బీసీలు ఆర్థి కంగా,సామాజికంగా,రాజకీయంగా ఎదిగితే పెత్తం దారులకు రాజకీయ మనుగడ ఉండదన్న భావన ఉండేది. గతంలో బీసీలకు సంక్షేమ పథకాలు, రాజకీయాల్లో భాగస్వామ్యం ఉండేది కాదు. ఇవన్నీ గమనించి ఎన్టీఆర్ పార్టీ పెట్టి బీసీల్ని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రోత్సహించారు. బీసీల్లో నాయకత్వ లక్షణాలు తీసుకువచ్చింది ఎన్టీఆర్. నేడు బీసీల్ని చంద్రబాబు నాయుడు అన్ని విధాల ఆదుకుంటున్నారు. సమాజంలో మార్పునకు నాడు ఎన్టీఆర్ చేసిన పోరాటం వల్లే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బీసీల్లో మార్పు వచ్చింది. ఎన్టీఆర్, చంద్రబాబు, టీడీపీ వల్లే మనం తలెత్తుకుని తిరగగలుగుతున్నాం. నేడు జగన్ రెడ్డి పెత్తందారీ పాలన సాగిస్తున్నారు. పెత్తందారీ పాలనను అంతమొందించేందుకు బీసీలు నడుం బిగించాలి. సమాజంలో 50 శాతం పైగా ఉన్న జనాభాను అణిచి వేయాలని జగన్‌రెడ్డి చూస్తున్నారు.



ప్రతి సంక్షేమ పథకంలో బీసీలకు 20 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే. ఈ ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరగదు. జగన్ రెడ్డి స్వార్థం కోసం పనిచేస్తుంటే ...చంద్రబాబు నాయుడు సమాజం కోసం పని చేస్తున్నారు. జగన్ రెడ్డి లాంటి అవినీతి పరుడు, దోపిడి దారుడు ఈ సమాజానికి పనికిరాడు. అంబేద్కర్ రిజర్వేషన్ల వల్లే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగింది. వైసీపీ నేతలు రాష్ట్రంలో ఉన్న సంపదను దోచుకుంటున్నారు, వాటిని దోచుకోవటం వల్లే మనం పేదలుగా మిగిలిపోతున్నాం. టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీల అభివృద్ధి. టీడీపీని రక్షించుకోవాల్సిన భాధ్యత బీసీలదే అని యనమల అన్నారు.

## ఎన్ని సీట్లు మార్చినా వైసీపీ మునిగిపోయే నావే

### 2024లో జగన్ సీఎంగా ఉండరు: లోకేష్



అమరావతి: అభ్యర్థులు పారిపోయినా, సీట్లు మార్చినా మునిగిపోయే వైసీపీ నావను ఏ శక్తీ అడ్డుకోలేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఎక్స్ వేదికగా లోకేష్ స్పందిస్తూ.. ప్రజాగ్రహానికి గురైన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పరారీలో ఉన్నారన్నారు. ఇప్పటి వరకు 35మంది వైసీపీ ఎమ్మెల్యేలు తమ సొంత నియోజక వర్గాల్లో పోటీ చేసేందుకు భయపడి పారిపోయా రన్నారు. వైసీపీలో ఓటమి భయానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని అన్నా రు. ఎన్నికలకు ముందే వైసీపీ అభ్యర్థు ల్లో సన్నగిల్లిన విశ్వా సానికి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థు ల్లో తాజా మార్పులు ప్రతిబింబిస్తున్నాయన్నారు. ప్రస్తుత 35 మంది ఎమ్మెల్యేలతో పాటు మరో 50మంది వైసీపీ ఎమ్మెల్యేలు కూడాతమసొంత స్థానాల్లో పోటీ చేసేందుకు విముఖంగా ఉన్నారని కూడా వినిపిస్తోందన్నారు.2024లో ఇక జగన్ సీఎంగా ఉండరని.. ఏపీ రాష్ట్రం బైబై జగన్ అంటోందని లోకేష్ వ్యాఖ్యానించారు.

# అధైర్యం వద్దు.. అండగా ఉంటాం

## బాధిత కుటుంబాలకు భువనేశ్వరి భరోసా





(3వ పేజీ తరువాయి)

అనంతరం ఆముదాలవలస నియోజకవర్గం, బూర్జ మండలం, తోటవాడ గ్రామంలో గేదెల సాంబమూర్తి (76) కుటుంబాన్ని కలిశారు. సాంబమూర్తి భార్య ఎర కమ్మ, కుమారులు తవిటినాయుడు, జగదీశ్వరరావు, కుమార్తె పద్మావతిని పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆముదాల వలస మండలం,దన్నానపేట గ్రామంలో గొర్లె తిరుపతి రావు(72) కుటుంబాన్ని కలిశారు. తిరుపతిరావు భార్య రమణమ్మ, కుమారుడు శ్రీనివాసరావుతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అనంతరం ఆముదాలవలస మండలం, నిమ్మ తొర్లాడ పంచాయతీ, పాత నిమ్మ తొర్లాడ గ్రామంలో ఆకేటి పారయ్య(73) కుటుంబ సభ్యులను కలిశారు. పారయ్య కుమారుడు రమణ, కోడలు తవిటమ్మ, మనుమళ్లు సంతోష్ కుమార్, దుర్గా ప్రసాద్ లతో మాట్లాడి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం అందించారు. అదే గ్రామంలో గొండు ఎర్రయ్య(67) కుటుంబ సభ్యులను కలిశారు. ఎర్రయ్య భార్య గొండు తవిటమ్మ, కుమారులు శ్రీను, జయరామ్, రాజులతో భువనేశ్వరి మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కును అందించి ఆర్థికసాయం చేశారు. పార్టీ అండగా ఉంటుందని ఎర్రయ్య కుటుంబానికి ధైర్యం చెప్పారు. శ్రీకాకుళం జిల్లాల కార్యకర్తల కుటుంబాల పరామర్శ అనంతరం విశాఖపట్నంలోని నోవాటెల్ హెూటల్ లో బస చేశారు. భువనేశ్వరికి శ్రీకాకుళం జిల్లా కార్యకర్తలు, ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. వివిధ సామాజికవర్గ ప్రజలు, అంగన్వాడీలు, వైసీపీ చేతిలో ఇబ్బందులకు గురైన పలువురు భువనేశ్వరిని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసానిచ్చారు. తన కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలకు అభివాదం చేస్తూ..వారిని పలకరిస్తూ రెండో రోజు పర్యటనను భువనేశ్వరి విజయవంతంగా పూర్తిచేశారు. భువనేశ్వరి రెండో రోజు పర్యటనలో ఉత్తరాంధ్ర నాయకు లు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### నేటి పర్యటన వివరాలు

మూడోరోజు పర్యటనలో భాగంగా శు క్రవారం ఉదయం 10 గంటలకు నోవాటెల్ హెూటల్ నుండి బయలుదేరి, విశాఖపట్నం 33, 41, 45 వార్డుల్లో బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు. మధ్యాహ్నం 12:10 గంటలకు విశాఖపట్నం 50వ వార్డు బిర్లా కన్వెన్షన్ దగ్గర్లో భోజన విరామం ఉంటుంది. అనంతరం 2.20 నిమిషాలకు బయలుదేరి విశాఖపట్నం 65వ వార్డులో బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు. కార్యక్రమం అనంతరం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ వెళతారు.

# బీసీ ద్రోహి జగన్‌రెడ్డిని ఇంటికి పంపాలి

## రానున్న వంద రోజులు కష్టపడండి ◆ చంద్రబాబును తిరిగి సీఎంగా చూడాలి

## జయహెూ బీసీ వర్క్‌షాపులో టీడీపీ నేతలు కొల్లు, కాలవ, పితాని, తదితరుల పిలుపు

అమరావతి, చైతన్యరథం: జయహెూ బీసీ పేరుతో టీడీపీ రాష్ట్ర వ్యాప్తంగా 40రోజుల పాటు నిర్వహించ నున్న కార్యక్రమానికి సన్నాహకంగా గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ బీసీ సాధికార సమితి అధ్యక్షులు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించగా, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాపులో టీడీపీ నేత లు మాట్లాడుతూ జగన్‌రెడ్డి బీసీల ద్రోహిలా మారాడని, బీసీలను అణగతొక్కడమే పనిగా పెట్టుకున్నాడని, అటు వంటి జగన్‌రెడ్డిని బీసీలంతా ఐక్యంగా పని చేసి ఇంటికి పంపించాల్సిందేనని స్పష్టంచేశారు. రానున్న వంద రోజు లు బీసీలంతా కష్టపడిచేసి బీసీల బాంధవుడయిన చంద్ర బాబును తిరిగి సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు.



### బీసీలపై రెడ్ల పెత్తనం: కొల్లు



ఈ వర్క్‌షాప్‌లో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలు గుదేశం పాలనలో బీసీల అభివృద్ధి, అభ్యున్నతే లక్ష్యం గా అడుగులు వేశా మని అన్నారు. జగన్‌రెడ్డి వచ్చాక నిధులు లాక్కున్నాడు. విధులు లాక్కున్నాడు. అధికారాలు దూరం చేశాడు. అన్ని కీలక పదవుల్లో రెడ్లను పెట్టి బీసీలపై పెత్తనం చెలాయిస్తున్నాడు. వందలాది మంది ప్రాణాలు తీశాడు. చేతి వృత్తులు చేసుకునే వారిని ప్రోత్సహించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తే.. జగన్ రెడ్డి వారి జీవితాలను రోడ్డున పడేశాడు. రూ.75 వేల కోట్లు దారి మళ్లించాడు. నామినేటెడ్ పదవులు, పను ల్లో మనకు అవకాశాలు లేకుండా ఒకే వర్గానికి ధారా దత్తం చేస్తున్నాడు. చదువులు దూరం చేస్తున్నాడు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు నాశనం చేశాడు. రాజ కీయంగా అవకాశాలు తొక్కి పెట్టాడు. బీసీలను జగన్ రెడ్డి కుటుంబ పెద్దల ముందు మోకరిల్లేలా చేస్తున్నాడు. రాష్ట్రాన్ని ఐదుగురు రెడ్లకు రాసిచ్చి బడుగు బలహీన వర్గాల వారిపై పెత్తనం చెలాయి స్తున్నాడు. ఇలాంటి జగన్ రెడ్డిని పరిగెత్తించేలా బీసీలు పని చేయాలన్నారు. అనంతరం 'జయహెూ బీసీ' కార్యక్రమానికి సంబంధిం చిన విధి విధానాలు వివరించారు. వచ్చే 40 రోజుల్లో దాదాపు 962 మండలాల్లో బీసీ కులాలను ఏకం చేస్తూ ముందుకు వెళ్లాలని నేతలకు సూచించారు. రాష్ట్రంలో ని ప్రతి బీసీ వ్యక్తినీ కలిసి వారి సమస్యలు పరిష్కరించ డమే ధ్యేయంగా అడుగులు వేయాలని కొల్లు పిలుపునిచ్చారు.

### జగన్మోహన్‌రెడ్డి బీసీ ద్రోహి: పితాని



ఈ వర్క్‌షాప్‌లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లింది తెలుగుదేశం పార్టీనేనన్నారు. తెలుగుదేశం బీసీల పార్టీ. జగన్మోహన్ రెడ్డి బీసీ ద్రోహి. జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాలు వేధింపులకు గురయ్యాయి.

ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీలపై అక్రమ కేసులు బనాయించి జైళ్లపాలు చేశారు. బీసీలకు జగన్ రెడ్డి చేసిన అన్యాయాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళదాం. కులవృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికీ ఆర్థిక భరోసా కల్పించే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పితాని ధీమా వ్యక్తం చేశారు.

### టీడీపీ పాలన ఎప్పుడూ బీసీలకు స్వర్ణయుగమే: దువ్వారపు

ఈ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి, అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని ఉద్ఘాటించారు. వేదిక మీద ఉన్న నాయకులంతా టీడీపీలో ఎదిగిన వారే. టీడీపీ పాలనలో ఎప్పుడూ బీసీలకు స్వర్ణయుగమే. బీసీలకు టీడీపీ ఇచ్చిన ప్రాధాన్యత మరే ఇతర పార్టీ ఇవ్వదు. చంద్రబాబు నాయుడు బీసీ సాధికార కమిటీలు ఏర్పాటు చేసి అనేక మందికి రాజకీయ ప్రాధాన్యత కల్పించారు. టీడీపీ హయాంలో బీసీ సబ్ ప్లాన్ కి ఏటా రూ. 10 వేల కోట్లు కేటాయించి నాలుగున్నరేళ్లలో సుమారు రూ. 36 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే. 2014-19 లో బీసీలకు 30 సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డి అన్నిటినీ రద్దు చేశాడు. విదేశీ విద్య, కార్పొరేషన్ రుణాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కమ్యూనిటీ భవన్‌లు అన్నీ నిలిపివేశారు. బీసీ రిజర్వేషన్లు 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే. జగన్ రెడ్డి ఆ రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16,800 మందికి స్థానిక సంస్థల్లో రాజకీయ పదవులు దూరం చేశారు. టీడీపీ హయాంలో కులగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. కానీ జగన్ రెడ్డి నేడు కులగణన అంటూ బీసీల్ని మోసం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని దువ్వారపు పిలుపు ఇచ్చారు.



### బడుగుల భగవంతుడు చంద్రబాబు: బీటీ నాయుడు

ఈ వర్క్‌షాప్‌లో ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసినటువంటి బడుగుల భగవంతుడు చంద్రబాబు అన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు స్వర్ణ యుగాన్ని అందించారు. ఈ ఐదేళ్ల పాలనలో జగన్ మోహన్ రెడ్డి.. బీసీలను బానిసలుగా చూశారు. తెలుగుదేశం నాయకుల్ని భయపెడితే ప్రజలు కూడా భయపడతారని కింజరాపు అచ్చెన్నాయుడుని అరెస్టు చేశారు. ఆ రోజే వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలయ్యింది. యనమల రామకృష్ణుడు పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. అయ్యన్న పాత్రుడిపైన అక్రమంగా రేప్ కేసు పెట్టి బీసీలను అణగదొక్కారు. చంద్రన్న హయాంలో మెజార్టీ శాఖలన్నీ బీసీ నాయకులకి ఇచ్చి గౌరవించారు. జగన్ పాలనలో బీసీలకు 56 కార్పొరేషన్లు అని చెప్పి కేవలం కుర్చీలు, టేబుళ్లకే పరిమితం చేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుతో ఆంధ్రప్రదేశ్ కు స్వర్ణయుగం రాబోతోంది. బీసీలకు గతంలో ఇచ్చినటువంటి పదవులకంటే ఉన్నతమైన స్థానాలు రాబోతున్నాయి. యుగపురుషుడు నందమూరి తారక రామారావు గ్రామస్థాయిలో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించారు. చంద్రన్న స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి బీసీలకు అన్యాయం చేశారని దువ్వారపు రామారావు విమర్శించారు.



### బీసీలను రాజకీయంగా అణగదొక్కారు: గణబాబు



ఈ వర్క్‌షాప్‌లో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ గతంలో రాచరికాలు ఉన్నప్పుడు సామంతరాజుల పరిపాలన చూశాం.. ఆ విధంగా రాష్ట్రాన్ని జగన్ మోహన్‌రెడ్డి 5 జోన్లుగా విభజించి కనీసం ఒక్క బీసీకి కూడా న్యాయం చేయలేదు.. అన్ని జోన్లకు రెడ్డి సామాజిక వర్గాన్ని సామంతులుగా ఏర్పాటు చేసుకుని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని విమర్శించారు. ఆంధ్రులకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2021 నాటికి పూర్తి చేస్తా అని అసెంబ్లీ సాక్షిగా బల్ల గుద్ది మరీ బీసీ నాయకులతో చెప్పించారు. ఇలాంటి అబద్ధాలు చెప్పించడానికి మాత్రమే బీసీ నాయకులను వాడుకునే వ్యక్తి జగన్ రెడ్డి. గౌరవ ప్రదమైన పదవుల్లో ఉన్న నాయకులను కించపరిచేలా చేస్తున్నాడు జగన్ రెడ్డి. వైసీపీ పాలనలో ఓ వైపు అరాచకాలు, ఓ వైపు అక్రమ కేసులతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఆర్థికంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి. విద్య, ఉపాధి, అణగారిన ప్రజలకు ఇచ్చే నిధులు అన్నీ రద్దయ్యాయి. విదేశీ విద్యతో బీసీలు ఉన్నతమైన స్థానాల్లో ఉండి సంపాదనా పరులవుతారనుకుంటే ఆ కార్యక్రమాలు రద్దు చేశారు. ఇక రాజకీయంగా ఉన్నతమైన పదవులు వస్తాయనుకుంటే బీసీలను రాజకీయంగా అణగదొ క్కారు. రాష్ట్రంలో ప్రజలు ఆర్థికంగా ముందుకు వెళ్లా లంటే అది ఒక్క చంద్రబాబు ద్వారానే సాధ్యమవు తుందని గణబాబు అన్నారు.

- మిగతా వివరాలు 6వ పేజీలో

### బీసీల పుట్టినిల్లు టీడీపీ: కాలవ



ఈ వర్క్‌షాప్‌లో టీడీపీ పొలిట్ బ్యూ రో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీని వాసులు మాట్లాడు తూ... తెలుగు దేశంపార్టీ అంటేనే బీసీల పార్టీ. మనం దరికి ఇది పుట్టి నిల్లు అన్నారు.మన కోసమే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించినట్లుగా ఉంటుంది. బీసీల సంక్షేమం తో పాటు అనేక పదవులు ఇచ్చి, పాలనలో మెరుగైన భాగస్వామ్యాన్ని టీడీపీ అం దించింది. ఎన్టీఆర్ వేసిన బలమైన బీసీ పునాదులను మరింత బలోపేతం చేస్తూ, మరింత మంది బీసీ నాయ కులు రాజకీయాల్లో ఎదిగేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. లోకేష్ పాదయాత్రలో దాదాపు అన్ని బీసీ సామాజిక వర్గాలను కలుసుకొని, మనస్సు విప్పి మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను చూపెడతానని హామీ ఇచ్చారు.

టీడీపీ ప్రతి అడుగులోను బీసీల గుండె చప్పుదు ఉంటుంది. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఉత్తరాంధ్ర వైవీ సుబ్బారెడ్డి, కోస్తా ప్రాంతం విజయసాయిరెడ్డి, రాయల సీమ పెద్ది రెడ్డికి రాసిచ్చారు. కాని చంద్రబాబు ఉత్తరాంధ్రలో అచ్చెన్నాయుడు, కోస్తా ప్రాంతంలో యనమలకు, రాయలసీమ కేఈ కృష్ణమూర్తి వంటి వారికి ప్రాధాన్యం ఇచ్చి బీసీ నాయకత్వాన్ని పెంపొందించారు. నేడు నలుగురు రెడ్ల చేతుల్లో రాష్ట్రం నాశనం అవుతోంది. చంద్రబాబు బీసీ నాయకత్వాన్ని ప్రతి జిల్లా లోనూ, ఆఖరికి పార్లమెంట్‌లోను పెంచారు. కీలకమైన నిర్ణయాల్లో బీసీ నాయకుల్ని భాగస్వామ్యులు గా చేశారు. క్షేత్ర స్థాయిలో బీసీల నాయకత్వాన్ని పెంచేందుకు ఎన్టీ ఆర్ 1987లో స్థానిక సంస్థల్లో 20శాతం రిజర్వేషన్లు తీసుకువస్తే, దానిని చంద్రబాబు 34శాతానికి పెంచా రు. 20ఏళ్లకు ఒకసారి బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ వస్తున్నాం. 2000 సంవత్సరంలో విశాఖలో జరిగిన మహానాడులో స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు పెంచే తీర్మానంచేశాం.అయితే జగన్‌రెడ్డి మాత్రం బీసీలపై కక్షగట్టినట్లుగా 34శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతా నికి తగ్గించి దాదాపు 16,800 పదవులను బీసీలకు దూరం చేశారు. బీసీలకు సంబంధించి జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి ఎన్నింటిలో వైసీపీ బీసీ నాయకులను సంప్రదించారో వారే సమాధానం చెప్పాలి.

కేవలం ప్రతిపక్ష నాయకులను తిట్టేందుకు మాత్రమే జగన్‌రెడ్డి బీసీలను అడ్డం పెట్టుకుంటున్నారు. చాలా మంది బీసీ మంత్రులకు జగన్‌రెడ్డి టికెట్లు ఇవ్వ దం లేదు. మంత్రివర్గంలో నెంబర్ 2గా ఉన్న పెద్దిరెడ్డి గనులు దోచుకుంటున్నారు. పెద్దిరెడ్డిని మార్చే దమ్ము జగన్‌రెడ్డికి ఉందా? రెడ్లు ఎంత అవినీతి చేసినా జగన్ రెడ్డి చూస్తూ ఉంటారు. అదే బీసీలను చెత్తను తీసేసిన ట్లు తీసేస్తున్నారు. 56బీసీ కార్పొరేషన్లు నిర్వీర్యం చేశా రు. ఒక్కరికీ సబ్సిడీ లోన్లు ఇవ్వలేదు. పీజీ విద్యలో బీసీలకు రాయితీలను రద్దు చేశారని కాలవ ధ్వజమెత్తారు.

# కాకాణి కనుసన్నల్లో రూ.1000 కోట్ల భూకుంభకోణం: సోమిరెడ్డి

- శాశ్వత భూహక్కు చట్టం పేరుతో భారీగా అక్రమాలు
- 2,145 ఎకరాల భూములను బినామీ పేర్లతో కొట్టేసే ప్రయత్నాలు

అమరావతి: శాశ్వత భూహక్కు చట్టాన్ని అడ్డుపెట్టుకుని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రూ.1000కోట్ల విలువైన భూ కుంభకోణానికి పాల్పడ్డాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో 2,145 ఎకరాల భూములను బినామీ పేర్లతో కొట్టేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు ఆ భూముల లబ్ధిదారుల వివరాలను బయటపెట్టి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 10రోజుల్లో భూముల వివరాలు అధికారులు బయటపెట్టకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉద్యమాల పురిటిగడ్డ సింహపురిని వైసీపీ పాలనలో అవినీతికి అడ్డాగా మార్చడం బాధాకరం. శాశ్వత భూహక్కు చట్టం ప్రకారం 20 ఏళ్లుగా అనుభవంలో అసైన్డ్ భూములపై ఆ పేదలకే హక్కులు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తన చుట్టంగా మార్చుకుని రూ.1000 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 6,610మందికి 5445 ఎకరాలు భూములకు పట్టాలు మంజూరు చేసినట్లు కాకాణి ప్రకటించాడు. ఈ వివరాలను మేం సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా 3,300ఎకరాలను మాత్రమే పంపిణీ చేసినట్లు జాయింట్ కలెక్టర్ అధికారికంగా సమాచారమిచ్చారు. అసైన్మెంటు కమిటీ చట్టం ప్రకారం భూములపై హక్కులు కల్పించేందుకు ఎమ్మెల్యేలందరూ ఆమోదించాల్సివుండగా కేవలం జిల్లా మంత్రి, ఇన్‌చార్జి మంత్రి, జేసీ,ఆర్డీఓ మాత్రమే సంతకాలు చేసివున్నారు. 3300 ఎకరాలకు పట్టాలు ఇచ్చినట్లు అధికారులు చెబుతుంటే, కాకాణి మాత్రం 5445 ఎకరాలంటున్నాడు. మిగిలిన 2145 ఎకరాల సంగతేంటి. ఇక్కడే భారీ కుంభకోణం జరిగిందని సోమిరెడ్డి ఆరోపించారు.



### రికార్డుల్లో కాకాణి బినామీల పేర్లు

దశాబ్దాలుగా భూమి అనుభవంలో ఉన్న పేదలకు బలవంతంగా నామమాత్రపు డబ్బులు ఇచ్చి దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నారు. వందల ఎకరాల భూములకు సంబంధించి రికార్డుల్లో కాకాణి తన బినామీల పేర్లు ఎక్కిస్తున్నాడు. పేదల భూములను కబ్జా చేయడం, బలవంతంగా లాక్కోవడం కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కొత్తకాదు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నెల్లూరు నగర పరిధిలోని వావిలేటిపాడులో రూ.30 కోట్ల విలువైన 4.70 ఎకరాల దళితుల భూములను చెరపట్టాడు. ఏడుగురు దళితులకు సంబంధించిన ఆ భూములను విడిపించి తిరిగి వారికి ఇప్పించాం. అయినా కాకాణికి సిగ్గురాలేదు. అందులో మళ్లీ 90 సెంట్ల భూమిని తాము శ్మశానానికి ఇచ్చామని చెబుతూ ఆ భూమిని దళితుల నుంచి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడని సోమిరెడ్డి ధ్వజమెత్తారు.

సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 3,300 ఎకరాలు పోను మిగిలిన 2,145 ఎకరాల లబ్ధిదారుల వివరాలను జిల్లా అధికారులు బయటపెట్టాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి మూతిమీద ఉన్నవి నిజమైన మీసాలైతే లబ్ధిదారుల జాబితా బయటపెట్టాలి. మొన్న ఆ మీసాలు లేకనే వరదాపురంలో క్వార్ట్జ్ తవ్వకాలపై పై నేను చేపట్టిన సత్యాగ్రహం పైకి హిజ్రాలను పంపాడు. ఆ రోజే ఆయన సంగతి బయటపడిపోయింది. అసలు గ్రామసభలు పెట్టకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారు. ఆ 2145 ఎకరాలకు సంబంధించిన లబ్ధిదారులు ఎవరు. వెంకటాచలం మండలం రామదాసుకండ్రిగలో అటు పోర్టు రోడ్డు, ఇటు హైవేకి మధ్య ఉన్న విలువైన భూములపైనా కాకాణి కన్నేశాడు.

1972లో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన 102 ఎకరాల భూముల విషయంలో లిటిగేషన్ లేపాడు. శాశ్వత భూహక్కుచట్టం ప్రకారం ఆ 102 ఎకరాల భూములను అనుభవిస్తున్న పేదలకు హక్కులు కల్పించలేదు. ఇటీవల సస్పెండ్ అయిన తహసీల్దార్ ఐఎస్ ప్రసాద్ చేత అనాధీన భూమిగా రికార్డుల్లో నమోదు చేయించాడు. ఇప్పుడు అధికారులతో వారిని బెదిరించి బలవంతంగా సంతకాలు చేయించుకున్నాడు. ఎకరా రూ.కోటి విలువ చేసే ఆ 102 ఎకరాల భూములను తన అల్లుడికి సంబంధించి కంపెనీ పేరుతో హస్తగతం చేసుకునే ప్రయత్నాల్లో కాకాణి ఉన్నాడు. మంత్రి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేస్తూ ప్రజలకు ద్రోహం చేయడం కొందరు అధికారులకు తగదు. 2018లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో 70 వేల ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను చిన్నవివాదం కూడా లేకుండా డీకేటీ పట్టాలుగా మార్చామని సోమిరెడ్డి గుర్తు చేశారు.

### దోపిడీ దారుల గడ్డగా మార్చేశారు

శాశ్వత భూహక్కు చట్టాన్ని ఇప్పుడు శాశ్వత భూదోపిడీ చట్టంగా మార్చి కాకాణి పేదల భూములను దోచుకుంటున్నాడు. ఉద్యమాల పురిటిగడ్డగా గుర్తింపు పొందిన సింహపురిని అవినీతికి అడ్డాగా, దోపిడీ దారుల గడ్డగా మార్చేయడం బాధాకరం. గ్రావెల్, ఇసుక, మట్టి, క్వార్ట్జ్, చివరకు ఈ రోజు భూముల కుంభకోణం అన్నింటిలోనూ కాకాణి దే ప్రధాన పాత్ర. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా మంత్రిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రకటించిన మేరకు 5, 445 ఎకరాలకు సంబంధించిన లబ్ధిదారుల మొత్తం వివరాలను బయటపెట్టాలి. లేదంటే కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీంకోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకుని తప్పించుకోవడం అలవాటు. చివరకు అధికారులే బాధ్యులవుతారని గుర్తుంచుకోండి. ఇప్పటికే పొదలకూరు తహసీల్దార్ స్వాతిముత్యం సస్పెన్షన్ లో ఉన్నారు. ఇటీవలే ఐఎస్ ప్రసాద్ పైనా సస్పెన్షన్ వేటు పడింది. ఐదుగురు క్లెర్కులకు వెళ్లారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఇన్ని కుంభకోణాలు జరుగుతుంటే జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నాడు. ఆయన ఐఏఎస్ అధికారి అనుకుంటున్నారా. లేక మంత్రి కింద కూలీ అని అనుకుంటున్నారా. కలెక్టర్ ధైర్యంగా చట్టాన్ని అమలు చేయాల్సిందిపోయి కాకాణి చెప్పిందల్లా అడ్డంగా చేసేస్తుండటం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వేపల్లికి సంబంధించి మొత్తం వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 10 రోజుల్లో మొత్తం వివరాలు బయట పెట్టకపోతే కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని సోమిరెడ్డి హెచ్చరించారు.

# బీసీ ద్రోహి జగన్‌రెడ్డిని ఇంటికి పంపాలి

### టీడీపీ పాలనలో బీసీలకు అగ్రపీఠం: గౌతు శిరీష



ఈ వర్క్‌షాప్‌లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గౌతు శిరీష మాట్లాడుతూ బీసీలకు అన్ని విధాలా అగ్రపీఠం వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. వెనకబడిన కులాలకు రాజ్యాధికారం తీసుకొస్తామంటూ జగన్ రెడ్డి గాలిమాటలు చెబుతున్నారు. బీసీ ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ రెడ్డి బీసీలకు చేసింది సున్నా. 56 కార్పొరేషన్లు పెట్టారు.. కానీ నాలుగేళ్లలో నలుగురు బీసీలకు కూడా లోన్లు ఇవ్వలేదు.

జగన్ రెడ్డి పాలనలో బీసీ స్టడీ సర్కిళ్లు మూతబడ్డాయి. విదేశీ విద్య దూరమైంది. ఆధరణ పథకం ఆనవాలు కనుమరుగైంది. వైకాపా ప్రభుత్వంలో మంత్రి పదవుల్లో ఉన్న బీసీ నాయకులకు అధికారాలు లేవు. టీడీపీ ప్రభుత్వంలో టీటీడీ,, ఆర్‌టీసీ, ఏపీపీఎస్సీ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు బీసీలకు ఇచ్చారు. జగన్ హయాంలో అచ్చెన్నాయుడు మొదలు కొని.. కొల్లు రవీంద్ర వరకు అనేక మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీల కోసం ఎనలేని సేవ చేసి ప్రజల గౌరవ మన్ననలు పొందిన మా తాత గౌతు లచ్చన్నను వైసీపీ వారు అవమానకరంగా మాట్లాడారు. పలాసలో ఒక మదమెక్కిన వైసీపీ పశువు మా తాతని దూషించాడు.

వైసీపీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదు. బీసీలపై దాడులు జరుగుతుంటే ప్రశ్నించలేని బీసీ నాయకులు వైసీపీలో ఉన్నారు. జగన్ పాలనలో గౌడ సోదరుడు అమర్నాథ్‌ని కాల్చి చంపారు. నందం సుబ్బయ్యను తల నరికి చంపారు. అయినా ఒక్క వైసీపీ బీసీ నాయకుడు ప్రశ్నించలేదని శిరీష తప్పుబట్టారు.

### అరాచకపాలనను అంతం చేయాలి: కొనకళ్ల



ఈ వర్క్‌షాప్‌లో మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతే బీసీలకు అనేక రాజకీయ అవకాశాలు వచ్చాయన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఎన్టీయార్ 20 శాతం ఇస్తే, చంద్రబాబు 34 శాతం ఇచ్చి ఎక్కువ శాతం రిజర్వేషన్లు ఏర్పాటు చేశారు. చంద్రబాబు హయాంలో బీసీలకు మరిన్ని రాజకీయ అవకాశాలు ఇచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేశారు. రాజకీయంగా ఎదిగిన బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా, అండగా ఉంటున్నారనే దురుద్దేశంతో బీసీలను బెదిరించి లొంగదీసుకోవాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఈ నాలుగేళ్ల పాలనలో బీసీలను 300 మందిని కిరాతకంగా హత్య చేశారు. 20 వేల మంది పైన దాడులు చేశారు. ఇవాళ బీసీలందరూ మనల్ని మనం కాపాడుకోవాలంటే ఈ అరాచకపాలనను అంతం చేయాలి. బీసీలకు రాజ్యాధికారం కావాలన్నా, రాజకీయంగా ఎదగాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గద్దె దించి, బుద్ధి చెప్పి మళ్లీ మన తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని కొనకళ్ల పిలుపు ఇచ్చారు.

### బీసీలంతా ఏకమై జగన్‌ను సాగనంపాలి: బండారు

ఈ వర్క్‌షాప్‌లో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో బీసీలను పైశాచికంగా హింసించడంతో పాటు పలువురిని చంపేశారని మండిపడ్డారు. సైకో జగన్ రెడ్డికి డబ్బు తప్ప, అధికార మదం తప్ప ఏమీ తెలియదు. బీసీల అభివృద్ధికి చంద్రబాబు అనేక కార్యక్రమాలు చేపట్టారు.



ఎర్రన్నాయుడుని పార్లమెంట్ పంపించి కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించారు. జగన్ రెడ్డి పాలనలో సొంత సామాజికవర్గానికే అన్ని పదవులు ఇచ్చారు. జగన్ రెడ్డి పార్లమెంట్ లో బీసీలకు ప్రాధాన్యత కల్పించలేదు. బీసీలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్ ది అయితే దానిని కొనసాగించింది చంద్రబాబు. సంచార జాతులకు మొదటగా ఓటు హక్కు కల్పించింది ఎన్టీఆర్. బీసీలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా చంద్రబాబు నిలిచారు. బీసీలను అణగదొక్కుతున్న దుర్మార్గుడు జగన్ రెడ్డి. రజక అయిన మునిరాజమ్మను అన్యాయంగా చంపిన పార్టీ వైసీపీ. జగన్ రెడ్డిని సాగనంపేందుకు బీసీలంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని బండారు అన్నారు.

### టీడీపీతోనే బీసీలకు రాజకీయ భవిష్యత్: కేబీ శివబాల



ఈ వర్క్‌షాప్‌లో సీనియర్ నాయకురాలు కేబీ శివబాల మాట్లాడుతూ 56 బీసీ కార్పొరేషన్లపై 5 మంది షాడో రెడ్లను పెట్టి బీసీలను జగన్ రెడ్డి నయవంచన చేస్తున్నాడని విమర్శించారు. బీసీలకు అన్యాయం చేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోంది. జనాభాలో కుల గణన చేయాలని బీహార్, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిస్సా, జార్ఖండ్ ప్రభుత్వాలు అసెంబ్లీలలో తీర్మానాలు చేశాయి. బీసీ కుల గణనపై ఏపీ అసెంబ్లీలో జగన్ రెడ్డి ఎందుకు తీర్మానం చేయలేదు. 2014 లోనే చంద్రబాబు నాయుడు బీసీ కులగణన చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. జగన్ రెడ్డికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఎందుకు ఏర్పాటు చేయలేదు. అనంతపురం జిల్లాలో అనేక మంది బీసీలకు రాజకీయ భవిష్యత్తు నిచ్చింది తెలుగుదేశం పార్టీ. పార్థసారథి, కాలవ శ్రీనివాసులు, నిమ్మల కిష్టప్ప లాంటి అనేక మందికి పదవులు కల్పించింది తెలుగుదేశం పార్టీ. సైకో రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత బీసీలపై అమానుషంగా దాడులు జరుగుతున్నాయి. కపట ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరగదు. చంద్రన్న ప్రభుత్వంలోనే బీసీల సమగ్రాభివృద్ధి జరుగుతుందని శివబాల అన్నారు.

### పేరుకు మాత్రమే బీసీలకు పదవులు: సీఆర్ రాజన్



ఈ వర్క్‌షాప్‌లో సీనియర్ నాయకులు సీఆర్ రాజన్ మాట్లాడుతూ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత ప్రతి వ్యక్తిని, ప్రతి రంగాన్ని దెబ్బ తీశారు. ఇసుక లభించక నిర్మాణ రంగం కుదేలవడంతో బీసీలు ఎక్కువగా నష్టపోయారు. ఇసుక పాలసీతో జగన్‌రెడ్డి సొంత ఖజానాకు డబ్బులు మళ్లించుకున్నారు. డీకేటీ భూములను పథకం ప్రకారం దోచుకుంటున్నారు. స్వర్ణముఖి నదిలో ఇసుకను పెద్దఎత్తున తరలిస్తున్నారు. బీసీలకు పేరుకు మాత్రమే జగన్‌రెడ్డి పదవులు ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలను మారుస్తూ జగన్ రెడ్డి ఆయా వర్గాల గొంతు కోస్తున్నారు. జగన్ రెడ్డి సొంత సామాజికవర్గం వారు ఎంత పెద్ద తప్పు చేసినా మార్చడం లేదు. బీసీలకు విదేశీ విద్యను జగన్ రెడ్డి దూరం చేశారు. బీసీలందరూ జగన్ రెడ్డిపై తిరగబడి టీడీపీని గెలిపించాలని రాజన్ పిలుపు ఇచ్చారు.

# టీడీపీలో చేరిన పాడేరు వైసీపీ నేతలు

## - చంద్రబాబు సమక్షంలో పార్టీ తీర్థం పుచుకున్న సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు



అమరావతి : పాడేరు నియోజకవర్గానికి చెందిన వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నేతలు చంద్రబాబు నాయుడు సమక్షంలో గురువారం టీడీపీలో చేరారు. బెన్నవరం సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ, దేవరపల్లి సర్పంచ్ సిరబాల బుజ్జిబాబు, ఉపసర్పంచ్ గుమ్మడి రాజుబాబు, లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, తుంపాడ సర్పంచ్ తమర్భ సూర్యకాంతం, అన్నవరం ఎంపీటీసీ కిల్లో కృష్ణ, రింతాడ సీపీఐ మాజీ ఎంపీటీసీ సెగ్గ సంజీవ్ రావు, వంతాడపల్లి మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజ్, మాజీ సర్పంచులు సాగిన బుంజు పడాల్, మజ్జి జిమేష్, ముట్టడం పెద్దబాబయ్, పాడేరు రైతు సంఘం అధ్యక్షులు ముట్టడం సరబన్న పడాల్, ప్రభుత్వ మాజీ ఉద్యోగి కిల్లు వెంకటరమేష్ నాయుడుతో పాటు పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక స్థానిక సంస్థలు నిర్వీర్యమయ్యాయని, సర్పంచులను ఉత్సవ విగ్రహంలా ప్రభుత్వం మార్చిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాతీలకు మళ్లీ మహర్దశ రావాలంటే టీడీపీతోనే అని, పాడేరులో వచ్చే ఎన్నికల్లో టీడీపీని భారీ మెజారిటీతో గెలిపేందుకు కృషి చేయాలని చంద్రబాబు సూచించారు.

















వినుకొండకు చెందిన పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావు సారథ్యంలో రూపొందిన మహానాడు అనే మీడియా వెబ్ సైట్ ను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం చూపడంలో డిజిటల్ మీడియా అయిన మహానాడు వెబ్ సైట్ పనిచేయాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

# కదలిరా బీసీ సోదరా..

**బీసీలపై అదిరిపోయే పాటను విడుదల చేసిన చంద్రబాబు**

అమరావతి: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి లక్షల మంది బీసీలను నాయకులుగా తీర్చిదిద్దామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. అవకాశం ఇచ్చినప్పుడే తన ప్రతిభ చూపిస్తారని, అవకాశం రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరన్నారు. బీసీల గురించి ప్రత్యేకంగా రూపొందించిన పాటను టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేశారు. 'కదలిరా బీసీ సోదరా.. నీకు పసుపు జెండా అండ ఉందిరా' అంటూ ప్రత్యేక గీతాన్ని టీడీపీ రూపొందించింది. చెమట చుక్కతోనే చరిత్రలెన్నో సృష్టించే బీసీలమంటూ సాగిన.. ఈ ప్రత్యేక గీతాన్ని సినీ గేయ రచయిత కరీముల్లా పాడారు. కాగా, పాట విడుదల సందర్భంగా పాటను రూపొందించిన కరీముల్లాను చంద్రబాబు అభినందించారు .

## ఓటు హక్కు కోసం మంత్రి విడదల రజిని తప్పుడు చిరునామా!

గుంటూరు: ఓటు హక్కు కోసం మంత్రి విడదల రజిని తప్పుడు చిరునామా ఇచ్చారు. గుంటూరులో ఖాళీ స్థలం చిరునామాతో మంత్రి ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆమె ఇచ్చిన చిరునామాలో అపార్ట్‌మెంట్ ఉన్నట్లు పేర్కొన్నారు. దీనిపై తెదేపా నేతలు అభ్యంతరం తెలిపారు. బాధ్యతాయుతమైన మంత్రిగా ఉండి తప్పుడు పత్రాలతో దరఖాస్తు చేశారని ఆరోపించారు. మంత్రి రజినికి గుంటూరులో ఓటు హక్కు ఇవ్వొద్దని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే చిలకలూరిపేట పరిధిలోని పురుషోత్తమపట్నంలో ఆమె ఓటు ఉందని తెదేపా నేతలు చెప్పారు. విడదల రజిని ప్రస్తుతం చిలకలూరిపేట నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇటీవల ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సమన్వయకర్తగా వైకాపా నియమించింది. ఈ నేపథ్యంలోనే రజిని గుంటూరులో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

## జనసేన మా మిత్ర పక్షమే..

**షర్మిల ఏ పార్టీలో చేరితే మాకెందుకు: పురందేశ్వరి**

అమరావతి: జనసేన తమ మిత్ర పక్షమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఏ పార్టీలో చేరితే తమకెందుకు అని, తమ పార్టీ బలోపేతం కోసం తాము పని చేస్తామని పురందేశ్వరి తెలిపారు. ఏపీ బీజేపీ నేతలతో గురువారం పార్టీ కేంద్ర కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో పొత్తుల అంశంపై ప్రధానంగా చర్చకు వచ్చింది. బీజేపీ బలోపేతంతో పాటు, ఏపీలో పొత్తులపై ఎలా వెళ్లాలనే అంశంపై రాష్ట్ర నేతల నుంచి కోర్ కమిటీ అభిప్రాయాలు సేకరించింది. ఈ సమావేశంలో రాష్ట్ర నేతలు పలు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో భువనేశ్వరి మాట్లాడుతూ కేంద్ర కోర్ కమిటీ సభ్యుడు శివప్రకాష్ జీని కలవడానికే జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వచ్చారు.. ఈ భేటీ మర్యాద పూర్వకమే అన్నారు. షర్మిల ఏ పార్టీలో చేరితే మాకెందుకు. మా పార్టీ బలోపేతం కోసం మేము పని చేస్తాం. పొత్తులతో పాటు పార్టీ బలోపేతంపై చర్చించాం. పొత్తులపై మా అభిప్రాయాలను అధిష్టానానికి వివరిస్తాం. పొత్తులపై అంతిమ నిర్ణయం మా అధిష్టానం చూసుకుంటుందని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## లుక్ ఔట్ నోటీసులపై హైకోర్టులో ఎన్ఆర్ఐ యశస్వి సవాల్

**- విచారణ 9కి వాయిదా**

అమరావతి: తనపై సీఐడీ జారీ చేసిన లుక్ ఔట్ నోటీసును ఎన్ఆర్ఐ, టీడీపీ నేత యశస్వి బొద్దులూరు హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. యశస్వి తరపున న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనలు వినిపించారు. ఇప్పటికే సీఐడీ అధికారులు యశస్వి కి 41 ఏ కింద నోటీసులు జారీ చేశారని కోర్ట్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నోటీసులపై యశస్వి ఈ నెల 11న విచారణకు హాజరు అవుతున్నారని న్యాయవాది చెప్పారు. అందువలన సీఐడీ జారీ చేసిన లుక్ ఔట్ నోటీసును రద్దు చేయాలని ఉమేష్ చంద్ర కోరారు. ఎల్ఓసీ వలన యశస్వి విదేశాలకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయిందన్నారు. ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ జరుపాలని న్యాయవాది కోరారు. దీనిపై ప్రభుత్వం నుంచి తగిన ఆదేశాలు తీసుకోవాలని సీఐడీ న్యాయవాదిని హైకోర్టు ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 9కి వాయిదా వేసింది.

# ప్రతీకారం తీర్చుకున్న రోహిత్ సేన

- **రెండో టెస్ట్‌లో భారత్ ఘనవిజయం**
- **7 వికెట్లతో దక్షిణాఫ్రికాపై గెలుపు**
- **ఒకటిన్నర రోజుల్లోనే ముగిసిన మ్యాచ్**
- **రెండు టెస్టుల సిరీస్ 1-1తో సమం**



ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా పర్యటనను టీమ్ ఇండియా ఘన విజయంతో ముగించింది. సఫారీ గడ్డపై తొలి టెస్టులో ఓటమిపాలైన టీమిండియా... రెండో టెస్టులో 7 వికెట్ల తేడాతో అద్భుత రీతిలో నెగ్గింది. తద్వారా దక్షిణాఫ్రికాపై ఘనంగా ప్రతీకారం తీర్చుకుంది. కేప్ టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్ కేవలం ఒకటిన్నర రోజుల్లోనే ముగిసింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను రోహిత్ సేన 1-1 తేడాతో సమం చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు 55 పరుగులకు ఆలౌట్ కాగా.. టీమ్ ఇండియా 153 పరుగులు చేసింది. భారత్‌కు 98పరుగుల విలువైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను టీమ్ ఇండియా 176 పరుగులకు కట్టడి చేసింది. అనంతరం 79 పరు గుల లక్ష్యాన్ని భారత్ 12 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. యశస్వి జైస్వాల్ (28, 23 బంతుల్లో 6ఫోర్లు) క్రీజులో ఉన్నంతసేపు బౌండరీలతో అలరించాడు. రోహిత్‌శర్మ 17(నాటౌట్, 22 బంతుల్లో 2 ఫోర్లు) కూడా దూకుడుగా ఆడాడు. విరాట్ కోహ్లి(12), శుభ్మన్‌గిల్(10),శ్రేయస్‌అయ్యర్ 4(నాటౌట్) పరుగులుచేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబాడ, నంద్రీ బర్గర్, మార్కో జాన్సన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్లో విజయం సాధించి టెస్టు కెరీరుకు ఘనంగా వీడ్కోలు పలుకుదామనుకున్న డీన్ ఎల్గర్‌కు నిరాశే ఎదురైంది. బ్యాటింగ్‌లోనూ అతడు విఫలమయ్యాడు. ఎల్గర్ చివరి టెస్టు సందర్భంగా అతడికి భారత ఆటగాళ్లు అభినందనలు తెలిపారు.

అంతకుముందు రెండో ఇన్నింగ్స్‌లో ఓవర్‌నైట్ స్కోరు 62/3 తో రెండో రోజు ఆట కొనసాగించిన దక్షిణాఫ్రికా మరో 114పరుగులు జోడించి మిగతా ఏడు వికెట్లు కోల్పోయింది. 30 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండో రోజు ఆటను కొనసాగించిన మార్ క్రమ్ 106(103 బంతుల్లో 17 ఫోర్లు, 2 సిక్సు) దూకుడుగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా (6/61) విజృంభణతో ఆతిథ్య జట్టు మొదటి 10ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయింది. ఓ వైపు మిగతా బ్యాటర్ల నుంచి సరైనసహకారం లభించకున్నామార్ క్రమ్ మాత్రం ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ముకేశ్ కుమార్ 2, సిరాజ్, ప్రసిద్ధి కృష్ణ ఒక్కో వికెట్ పడగొట్టారు.

### సఫారీలను బెంబేలెత్తించిన సిరాజ్

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికాను తొలి ఇన్నింగ్స్‌లో మహ్మద్ సిరాజ్ (6/15) బెంబేలెత్తించాడు. నిప్పులు చెరిగే బంతులు సంధించి అతిథ్య జట్టుకు పట్టపగలే చుక్కలు చూపించాడు. అతడి దాటికి దక్షిణాఫ్రికా తొలి సెషన్లోనే 23.2 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. 1991లో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగు పెట్టిన తర్వాత టెస్టుల్లో దక్షిణాఫ్రికాకు అత్యల్ప స్కోరు ఇదే. ఆతిథ్య జట్టులో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు డేవిడ్ బెడింగ్హామ్(12), వెరినే(15) మాత్రమే రెండంకెల స్కోరుచేశారు. ముకేశ్, బుమ్రా రెండేసి వికెట్లు పడగొట్టారు.

### అనుహ్యంగా కుప్పకూలిన భారత్

ఓపెనర్ రోహిత్ శర్మ 39(50 బంతుల్లో),శుభ్మన్ గిల్ 36 (55 బంతుల్లో 5 ఫోర్లు), విరాట్ కోహ్లి 46 (50 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) నిలకడగా ఆడటంతో తొలిఇన్నింగ్స్‌లో భారత్‌మెరుగైన స్కోరు చేసేలా కనిపించింది. కానీ, ఒకే స్కోరు వద్ద చివరి ఆరు వికెట్లు కోల్పోయి ఆలౌటైంది. మొదటి రోజు టీ విరామ సమయానికి 111/4 స్కోరుతో నిలిచిన టీమ్ ఇండియా... 11 బంతుల వ్యవధిలో ఆరు వికెట్లను చేజార్చుకుంది. యశస్వి జైస్వాల్ (0), శ్రేయస్ అయ్యర్ (0), రవీంద్ర జడేజా (0) పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. కేఎల్ రాహుల్(8) కూడా నిరాశపరిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడ, ఎంగిడి, నంద్రీ బర్గర్లకు మూడేసి వికెట్లు దక్కాయి.

# వైసీపీ హయాంలో సివిల్ రైట్స్ డే నిర్వీర్యం

**టీడీపీ హయాంలో ప్రతీ నెల 30న పాటించారు: నరహరి వరప్రసాద్**




- **ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది**
- **దళితులు, గిరిజనలపై పెరిగిన దాడులు**

అమరావతి: వైకాపా పాలనలో దళిత-గిరిజనులపై దాడులు పెరిగిపోయాయని, కానీ వైసీపీ ప్రభుత్వం మాత్రం వాటిని నిలుపుదల చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ విమర్శించారు. గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న తమకు దళిత-గిరిజనులపై దాడులకు సంబంధించి విస్తుగొలిపే వాస్తవాలు వెల్లడవుతున్నాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రతీ నెల 30వ తారీఖును సివిల్ రైట్స్ డే గా పాటించేవాళ్లం. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పిస్తూనే.. వారి సంక్షేమ అభివృద్ధిపై సమీక్షలు నిర్వహించేవారు. సివిల్ రైట్స్ డే రోజున దళిత-గిరిజనులపై జరిగిన దాడుల ఘటనలపై సమీక్ష చేసి వాటి నిలుపుదలకు తగు చర్యలు తీసుకునేందుకు కార్యక్రమాలు రూపకలపన చేసేవాళ్లం. జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు అందులో పాల్గొనే వారు. దళిత గిరిజన వాడలు, గూడేలు, కాలనీలలో విద్య, వైద్యం, వారి రక్షణ, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి జరిగేది. కానీ వైసీపీ ప్రభుత్వంలో నేడు అటువంటివేవీ జరగడం లేదు. నేడు జగన్‌రెడ్డి ప్రభుత్వంలో సివిల్ రైట్స్ డేను నిర్వీర్యం చేశారు. దళిత గిరిజనుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తగు ఆదేశాలు జారీ చేసేవారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అంబేద్కర్ కలలు కన్న సమసమాజ స్థాపనకై తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తే..నేడు వైసీపీ పాలనలో ఎస్సీ ఎస్టీలను చిన్నచూపు చూసే పరిస్థితి దాపురించింది. తెలుగుదేశం పార్టీ హయాంలో దళిత-గిరిజనులుపై దాడులు, దుశ్చర్యలకు పాల్పడితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో కేసులు పెట్టి శిక్షలు పడేలా తగు చర్యలు తీసుకుని బాధితులకు నష్టపరిహారం అందించేవారు. బాధితులు అక్షరాస్యులైతే ఉద్యోగం, నిరక్షరాశ్యులైతే ఐదు ఎకరాల వ్యవసాయ భూమి లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి తద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలిచాం. దాడులకు గురయిన కాలనీలు, గూడేలు, తండాలలో ఆహార పదార్థాలు, నిత్యావసరాలు అందించేవారు. పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించేవారు. దాడులకు పాల్పడ్డవారిపై కఠిన చర్యలు తీసుకునేవారు. చట్టాల్ని, రాజ్యాంగాన్ని రాష్ట్రంలో సక్రమంగా అమలుపరిచి ఎస్సీ ఎస్టీల రక్షణ విషయంలో లోటుపాట్లు లేకుండా చూసేవారు. టీడీపీ ప్రభుత్వంలో చేపలు పట్టుకుని జీవనం సాగించే ఆదివాసీ గిరిజనులకు సొసైటీలు ఏర్పాటు చేసి వారికి 90శాతం సబ్సిడీతో మోటారు సైకిళ్ళు, వలలు, 10లక్షలు విలువ చేసే ఐచర్ 4 చక్రాల లారీ వాహనాలు ఇచ్చి ఆర్థిక భరోసా కల్పించి వారికి ఉపాధి కల్పించాం. చేపల వేట విరామ సమయంలో ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులకు రూ.4వేలు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నాం. నేడు దళిత-గిరిజన కాలనీలు, తండాలలో వైసీపీ ప్రభుత్వాన్ని ఛీకొడుతున్న పరిస్థితులు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు 11,560 మంది దళితులపై, 1725 మంది గిరిజనులపై దాడులు జరిగినా ఒక్కరికీ న్యాయం చేయలేదు. వైసీపీ ప్రభుత్వంలో బాధిత ఎస్సీ, ఎస్టీ కుటుంబాలను రోడ్డున పడేశారు. ఎస్సీ ఎస్టీలు సామాజిక బహిష్కరణకు గురవుతున్నారు. దాడులకు గురైన ఎంతమంది ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేశారనే దానిపై మేం చర్చకు సిద్ధం. వైసీపీ ప్రభుత్వం ఎస్టీలకు భరోసానిచ్చే అనేక కార్యక్రమాలను నిలుపుదల చేసింది. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో దళిత గిరిజనులకు రక్షణ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరిస్తామని నరహరి వరప్రసాద్ తెలిపారు.

## చంద్రబాబు, లోకేష్, పవన్‌ను విమర్శించే స్థాయి వైసీపీ నేతలకు లేదు

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**

అమరావతి: రాష్ట్రంలో బీసీలకు చెందిన 30 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేస్తే కనీసం మాట్లాడని ఆర్ కృష్ణయ్య.. చంద్రబాబును, గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని విమర్శించడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు అండగా నిలిచిన తెలుగుదేశం ప్రభుత్వాన్ని, చంద్రబాబును విమర్శించే స్థాయి ఆర్ కృష్ణయ్యకు, రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుకు, మాజీమంత్రి కొడాలి నానిలకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే బీసీలకు కోసమని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ ద్వారా 36.475 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 4.20 లక్షల మందికి ఆదరణ పరికరాలు, కార్పొరేషన్ ద్వారా 3, 700 కోట్లు ఖర్చు చేసిన చంద్రబాబును ఆర్ కృష్ణయ్య లాంటి వాళ్ళు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం జరిగిన జయహో బీసీ సదస్సుకు వచ్చిన బీసీ సోదరులను చూసి వైసీపీ నాయకులకు చలి జ్వరం వచ్చిందన్నారు, చంద్రబాబు, లోకేష్, పవన్‌లను కొడాలి నాని విమర్శించడం దుర్మార్గం అన్నారు. కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలు తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు.

# ప్రపంచ అవినీతి చక్రవర్తి జగన్ పచ్చి అబద్ధాలు!

సియం జగన్‌రెడ్డి బతుకు అంతా అబద్ధాలు, అక్కస్సే. ఆ రెండూ లేకపోతె జగన్‌కి రాజకీయ బతుకే లేదు. అందుకే బటన్ నొక్కుడు సభల్లో అబద్ధాలు చెప్పడం, చంద్రబాబుపై అక్కసు వెళ్ళకక్కడం అతని నైజంగా మారింది. అయిదేళ్ల పరిపాలన పూర్తి కావస్తున్న సమయంలో ఎటువంటి చేతకాని అసమర్థ ముఖ్యమంత్రికి అయినా ఏదో ఒకటి చేసింది చెప్పుకోవడానికి ఉంటుంది. కానీ ఈ గతి మాలిన ముఖ్యమంత్రికి చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేదు. తానూ అవినీతి చక్రవర్తిగా పేరు తెచ్చుకొన్న జగన్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థి చంద్రబాబును అవినీతి పరుడని కోర్టులు నిర్ధాయించాయని పచ్చి అబద్దాలు చెప్పడాన్ని ప్రజలు తెలుసుకోనేంత అమాయకులు కాదు. జగన్ రెడ్డికి రాజ్యాంగ బద్ద వ్యవస్థలన్నా, న్యాయస్థానాల తీర్పులు పైనా ఏమాత్రం గౌరవం లేదు. స్కిల్ డెవలప్ మెంట్, ఫైబర్ నెట్ కేసులపై బహిరంగ వ్యాఖ్యలు చెయ్యకుండా సంయమనం పాటించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను లెక్క చెయ్యకుండా ఇష్టాను సారం మాట్లాడటం బాధ్యతా రాహిత్యం. చంద్రబాబుని అవినీతి పరుడుగా కోర్టులు నిర్ధారించాయని జగన్ పచ్చి అబద్దాలు చెప్పడం ఆయన దిగ జారుడు రాజకీయాలకు నిదర్శనం. స్కిల్ డెవలప్ మెంట్,ఫైబర్ నెట్ కేసులపై కోర్టుల్లో విచారణ జరగ కుండానే చంద్రబాబును అవినీతి పరుడుగా కోర్టులు నిర్ధారించి జైలుకి పంపినట్లు ఇష్టానుసారం అబద్దాలు చెప్పడం జగన్ రెడ్డికే చెల్లింది. ప్రజా స్వామ్యాన్ని కూనీ చేసి అధికారం దుర్వినియోగంతో చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయించారు. చంద్రబాబును శత్రువుగా పరిగణిస్తూ ఆయనపై పగ, ప్రతీకారంతో రగిలిపోతూ అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి కక్ష తీర్చు కొన్నాడు జగన్ రెడ్డి. అసలు కేసుల్లో విచారణే మొదలు కాకుండానే తాను ముఖ్యమంత్రిని అన్న విషయం మరచి వాస్తవాలను వక్రీకరించి బజారు మనిషిలా బహిరంగ సభల్లో పచ్చి అబద్ధాలు చెప్పడం చూసి ప్రజలు ఛీ కొడుతున్నారు. అది వైసిపి సభ కూడా కాదు. ప్రభుత్వ ఖర్చుతో నిర్వహించిన అధికారిక సభలో తానొక న్యాయ మూర్తిగా చంద్రబాబు అవినీతి పరుడని జగన్ అనడం ఏమిటి? అధికారిక కార్యక్రమంలో సియం జగన్ రెడ్డి ఇష్టాను సారం మాట్లాడటం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. ప్రపంచ ఆర్థిక ఉగ్రవాదిగా పేరుపడ్డ జగన్ రెడ్డి చంద్రబాబు అంత అవినీతి పరుడు ప్రపంచంలో ఎక్కడా లేదని మాట్లాడటం నవ్వి పోదురు గాక నాకేమిటీ సిగ్గు అన్న చందంగా వుంది. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసి తానూ నీతిమంతుడుగా వెలిగిపోవాలని జగన్ రెడ్డి కుట్ర పన్నారు. మళ్ళీ అధికారంలోకి రావడంకొరకు జగన్ ఆడుతున్న జగన్నాటకాలు ప్రజలు గుర్తించలేనంత అమాయకులు కాదు. తనకంటిన అవినీతి బురదని చంద్రబాబుకి పులమాలనే రాజకీయ పైత్యం విపరీతంగా పెరిగి పోయి రోత రాజకీయాలు చేస్తున్నారు. లక్ష కోట్లు ప్రజాధనం లూటీ చేసిన జగన్ రెడ్డి ఇంగితం లేకుండా చంద్రబాబుని అవినీతి పరుడు అనడం అంటే ఇంతకన్నా నీతిబాహ్యత ఏముంటుంది.

### చంద్రబాబు అవినీతి పరుడని మాట్లాడటం చూసి జనం ఛీ కొడుతున్నారు

అవినీతి గురించి జగన్ మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుంది. 2004లో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు అప్పులు తీర్చడం కోసం సొంత ఇంటిని కూడా అమ్మకానికి పెట్టిన కుటుంబం, అధికారాన్ని అడ్డుపెట్టుకొని 60 కి పైగా షెల్ కంపెనీలను పెట్టడం, సొంత పత్రిక, టీవీ చానల్ ప్రారంభించడమే కాదు సిమెంట్ పరిశ్రమలు, విద్యుత్ ప్లాంట్లు,రాష్ట్రానికో ప్యాలెస్ నిర్మించుకోన్నది నిజం కాదా జగన్ రెడ్డి? కేవలం ఐదేళ్లలోనే వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకున్నజగన్ రెడ్డి మచ్చ లేని చంద్రబాబు అవినీతి పరుడని మాట్లాడటం చూసి జనం నవ్వుకొంటున్నారు. జనాన్ని దోచిన డబ్బుతో దేశంలోని ముఖ్యమంత్రుల్లోకెల్లా అత్యంత ధనవంతుడై వెలిగిపోతు చంద్రబాబు అవినీతి పరుడు అని మాట్లాడటం చూసి గురివిందలు సిగ్గు పడుతు న్నాయి. తండ్రి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా తవ్వి పోసిన సంపద పోగేసుకున్న జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు తానే ముఖ్యమంత్రిగా ఉన్నందున ఇంకెంత పోగేసు కొని ఉంటారో ఏ ఆర్థిక గణాంకుడు లెక్క తేల్చగలడు. తానేమిటో తెలిసి కూడా తన నటనా కౌశల్యాన్ని నమ్మి తనను ముఖ్యమంత్రిని చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆయనకు వెర్రివాళ్లుగా కనిపిస్తుంటారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అంతులేని సంపదను పోగేసుకోవడం ఎలాగో జగన్మోహన్ రెడ్డికి తెలిసినంతగా దేశంలో మరొకరికి తెలియదు కూడా? అయినా ఆయన ఇతరులను అవినీతి పరులుగా అభివర్ణిస్తున్నారు. కానీ జగన్‌ను మించిన గజదొంగ, అవినీతి పరుడు ప్రపంచంలో మరొకరు ఉండరు. తన అధికారానికి అడ్డు వచ్చే వారంతా జగన్ దృష్టిలో అవినీతి పరులా? తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ సంపదనే కొల్లగొట్టి అపర కుబేరుడిగా, పారిశ్రామికవేత్తగా, పత్రికాధిపతిగా కూడా మారిన తాను ప్రజలకు మంచి చేస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పుకొవడానికి సిగ్గు ఉండాలి. రాజకీయ ప్రతీకారంతో చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం చూపలేకపోయినా జగన్ రెడ్డి చంద్రబాబు ను అవినీతి పరుడు అనడం జగన్ దిక్కుమాలిన రాజకీయాలకు నిదర్శనం.

### చంద్రబాబును అవినీతి పరుడుగా చిత్రించడం సాధ్యమా జగన్ రెడ్డి

ఆరోపణలే తప్ప ఆధారాలు చూపకుండా కేవలం కక్ష సాధించడంకోసం చంద్రబాబుని అక్రమ అరెస్టు చేయించారని లోకం అంతా కోడై కూసింది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి జగన్‌రెడ్డి చంద్రబాబుని అరెస్టు చేసి కక్ష తీర్చుకొనేందుకు రగిలిపోయ్యాడు. అవినీతి కేసులలో తాను జైలు జీవితం అనుభవించాల్సి రావడానికి చంద్రబాబు కూడా కారణం అన్న అభిప్రాయంతో చంద్రబాబునే టార్గెట్ చేసారు. స్కిల్ డేవలఫ్ మెంట్ కేసులో లబ్ది దారుడు చంద్రబాబు అని ఆరోపించిన సిఐడి ఛీఫ్ నిధులు ఆయనకు చేరినట్లు ప్రాథమిక ఆధారాలు మాత్రం చూపలేక పోయిన విషయం జగన్ రెడ్డి తెలుసుకోవాలి. నిధులు ఎక్కడికి వెళ్లాయో దర్యాప్తు చేయకుండా, నిర్ధారించకుండా ముందే చంద్రబాబు అరెస్టు చేసి చెయ్యని నేరానికి రిమాండ్‌కి పంపి 52 రోజులు జైలులో నిర్బంధించారు. చంద్రబాబును దోషిగా నిర్ధారించాల్సింది న్యాయస్థానాలు.కానీ దర్యాప్తు సంస్థలు చంద్రబాబుని దోషిగా చూపగానే వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైలుకు పంపారు.విచారణ చెయ్యకుండానే సమగ్రమైన చార్జిషీట్ దాఖలు చెయ్యకుండా వ్యవస్థలను మేనేజ్ చేసి 52రోజులు చంద్రబాబు జైలులో ఉంచారు. అధికారంలో ఉన్న వారి అంతర్యానికి అనుగుణంగా మెలగితే పోలేదా అనుకునే వ్యవస్థ ఉన్నందువల్ల ఆధారాలు లేకపోయినా అధికారంలో వున్నవారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు నిర్దోషి చంద్రబాబును అన్యాయంగా జైలుకు పంపారు. తమకు గిట్టని వారిని నేరంతో నిమిత్తం లేకుండా కేవలం ఆరోపణల ఆధారంగానే సుదీర్ఘ కాలం జైలులో ఉంచడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఎటువంటి ఆధారాలు లేకుండా సీఐడీ అధికారులు అత్యుత్సాహంతో చంద్రబాబుపై ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు పెట్టి అరెస్టు చేశారు. చంద్రబాబుపై చేసిన ఆరోపణలు అన్నీ రాజకీయ కుట్రలో భాగమే.ఒక తప్పుడు కేసుపెట్టి. ఎఫ్.ఐ.ఆర్‌లో ఆయన పేరులేకుండా, ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకుండా అరెస్టు చేశారు.కానీ కేసు ఎలాంటి విచారణ లేకుండా, ఎలాంటి చార్జిషీట్ వేయకుండా, సాక్ష్యాలు లేకుండా. చంద్రబాబును అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాక మరేమిటి? నస తప్ప పస లేని,పనికి మాలిన ఆరోపణలతో కేసులుపెట్టి చంద్రబాబును అవినీతి పరుడుగా చిత్రించడం సాధ్యమా జగన్ రెడ్డి? చంద్రబాబు నీతి, నిజాయితీలకు శిఖరం. ఆ శిఖరాన్ని అందుకోవాలంటే జగన్ రెడ్డి పది జన్మలు ఎత్తాలి.జగన్ కంటే ముందు చంద్రబాబును అవినీతి పరుడుగా చిత్రించాలని ఆయన అయ్య వైఎస్,అమ్మ విజయమ్మ కోర్టుల్లో పిటీషన్లు వేసి చాలా ప్రయాస పడ్డారు.కోర్టులతో చివాట్లు తిన్నారు.కావునా చంద్రబాబుపై జగన్ ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబును అవినీతి పరుడుగా నిరూపించలేవు.

చంద్రబాబుపై అక్రమ కేసులో అరెస్టు చేసి తానూ అఖండ రాజకీయాధికారంతో వెలిగిపోవాలని జగన్ రెడ్డి కుట్ర పన్నారు. మళ్లి అధికారంలోకి రావడం కొరకు జగన్ ఆడుతున్న జగన్నాటకాలు ప్రజలు గుర్తించలేనంత అమాయకులు కాదు. తనకంటిన అవినీతి బురదని చంద్రబాబుకి పులమాలనే రాజకీయ పైత్యం విపరీతంగా పెరిగి పోయి రోత రాజకీయాలు చేస్తున్నారు. నవ్వి పోదురు గాక నాకేమిటి సిగ్గు అన్న చందంగా లక్ష కోట్లు ప్రజాధనం లూటీ చేసిన జగన్ రెడ్డి ఇంగితం లేకుండా చంద్రబాబుని అవినీతి పరుడు అనడం అంటే ఇంతకన్నా నీతిబాహ్యత ఏముంటుంది. దుర్మార్గపు రాజకీయాలను, దుష్ట పరిపాలనను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబుపై కుట్ర పన్ని అక్రమ కేసులు పెట్టి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని చంద్రబాబుపై పగ తీర్చుకోవడా నికే ఉపయోగిస్తున్నారు. చంద్రబాబు అవినీతి పరుడని జగన్ మాట్లాడుతుంటే రాక్షసులు రాజనీతి గురించి వర్ణించినట్లు, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది. తనకంటిన అవినీతి బురదని చంద్రబాబుకి పులమాలనే రాజకీయ పైత్యం విపరీతంగా పెరిగి పోయి రోత రాజకీయాలు చేస్తున్నారు జగన్ రెడ్డి.

# దివ్యాంగులపై దౌర్జన్యమా!



- కళ్ళు కాళ్ళులేని అవిటివారిని పోలీసులతో కొట్టించడం దుర్మార్గం
- జియోన్ అంధుల పాఠశాలను అత్యవసరంగా ఖాళీ చేయిస్తారా?
- రాష్ట ప్రభుత్వానికి మానవత్వంలేదు
- పోలీసులు, రెవెన్యూ అధికారులపై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- రాష్ట విభిన్న ప్రతిభావంతుల సంస్థ మాజీ అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎంతోమంది అంధులు, దివ్యాంగులు, బధిరులకు విద్యా బోధన చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన జియోన్ అంధుల పాఠశాలను దౌర్జన్యంగా ఖాళీ చేయించడం దుర్మార్గమని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సంస్థ మాజీ అధ్యక్షుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న జియోన్ అంధుల పాఠశాలను గత నెల 29న ఖాళీ చేయించి విద్యార్థులను కోటిపల్లి బస్టాండు సమీపంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కోటేశ్వరరావు గుంటూరు నుంచి రాజమండ్రి వచ్చి గురువారం అంధ విద్యార్థులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అంధుల పాఠశాల మీద ప్రభుత్వం కన్నుపడిందని అందుకే పోలీసుల సాయంతో ఖాళీ చేయించారని ఆరోపించారు.గత నెల 29 వతేదీ తెల్లవారుజామున పోలీసులు వచ్చి పాఠశాల విద్యార్థులను భయాందోళనలు గురిచేశారని, కళ్ళు, కాళ్ళులేని అవిటివారిని చెంపలమీదకొట్టి భయపెట్టి దౌర్జన్యంగా పోలీసు జీపులో ఎక్కించి తీసుకుని వెళ్ళడం దారుణమని మండి పడ్డారు. మానవత్వం లేకుండా వ్యవహరించారని విమర్శించారు. పైగా వారి సమ్మతితోనే ఖాళీ చేయించామని కలెక్టర్, ఎమ్మార్వో, ఆర్.ఐ.కోర్టుకు చెప్పడం తప్పని హితవు పలికారు. పాఠశాలలోని బ్రెయిలీ లిపి ప్రింటర్లు, ధ్వంసం చేయడం దుర్మార్గానికి పరాకాష్ట అని కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. పోలీసులు చేసినపనికి జిల్లా ఎస్పీ సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఇది కనిపించడంలేదా అని ప్రశ్నించారు. పోలీసులు,రెవెన్యూ అధికారులపై మానవహక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.రెండునెలల్లో ఈ ప్రభుత్వం పోయి టీడీపీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు వీరికి న్యాయం చేస్తామని ఆయన చెప్పారు. సమావేశంలో పాఠశాల నిర్వాహకుడు జెన్నిబాబు పాల్గొన్నారు.

# సీఎం పదవికి జగన్మోహన్ రెడ్డి అనర్హుడు

- ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు
- మండిపడ్డ టీడీపీ నేత బడేటి చంటి



ఏలూరు (చైతన్య రథం): ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బడేటి చంటి మండిపడ్డారు. గురువారం 44వ డివిజన్ పరిధిలోని గన్ బజారు జెండా చెట్టు దగ్గర నుండి ప్రారంభమైన సంకల్పయాత్రలో బడేటి చంటి పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్ళి టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరించి, టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో చంద్రబాబు పాలనకు, ఇప్పుడున్న వైసీపీ పాలనకు తేడాలు గమనించాలని కోరారు. సీఎం పదవికి జగన్మోహన్ రెడ్డి అనర్హుడని, గతంలో ఎన్నడూలేనవిధంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా విశ్వాసం కోల్పోయామన్న బేలతనం సీఎం ముఖంలో స్పష్టంగా కనిపిస్తోందని, అయితే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ అభ్యర్థుల మార్పిడి అంటూ హడావిడి చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# ఆడుదాం ఆంధ్రా పేరిట యువతకు తీరని ద్రోహం

- సౌకర్యాలు లేవు.. స్టేడియం లేదు..
- టిడిపి హయాంలో నిర్మాణాలకు వైసిపి రిబ్బన్ కత్తిరింపులు
- పబ్లిసిటీ పీక్.. డవలప్ మెంట్ వీక్..
- నాలుగున్నరేళ్లుగా గాఢ నిద్రే!
- వైసీపీ పాలకుల తీరుపై ఆదిరెడ్డి శ్రీనివాస్... అనుశ్రీ సెటైర్లు



**రాజమహేంద్రవరం, (చైతన్యరథం):** క్రీడా సౌకర్యాలు కల్పించకుండా, స్టేడియం విషయం గాలికొదిలేసి, ఆడుదాం ఆంధ్రా పేరిట వైసిపి ప్రభుత్వం యువతను దారుణంగా మోసం చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. గడిచిన నాలుగురేళ్లుగా గాఢనిద్రలో ఉన్న ఈ ప్రభుత్వం ఇప్పుడే లేచి, ఆడుదాం ఆంధ్రా అంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ అటానమస్ కళాశాల గ్రౌండ్ లో రన్నింగ్ ట్రాక్ దగ్గర గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ట్రాక్ ని టిడిపి నాయకుడు యర్రా వేణుగోపాలరాయుడు శాప్ డైరెక్టర్ గా ఉండగా నిధులు తెచ్చి నిర్మిస్తే, కనీసం నిర్వహణ కూడా చేయలేకపోతున్నారని వాపోయారు. తమ పార్టీ నాయకులు, క్రీడాకారులు కల్సి ఇక్కడ తుప్పలు తొలగించి బాగుచేశారని ఆయన చెప్పారు. కనీసం ఇక్కడ కరెంట్ బిల్లు కూడా ప్రభుత్వం కట్టక పోవడం తో సదరు అధికారి బిల్లు చెల్లించాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు వైసిపి వాళ్ళు రిబ్బన్లు కత్తిరించి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, కొన్ని నిర్మాణాలు అయితే ఎక్కడివక్కడ నిలిపోయాయని ఆయన విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో క్రీడా వికాసం పేరిటా 390 కోట్ల రూపాయలతో 190 కేంద్రాలు మంజూరుచేశారని, ఇందులో 35కోట్ల రూపాయలకు పరిపాలన ఆమోదం లభించడంతో 39సెంటర్లు పూర్తిచేశారని మిగిలినవి కూడా పూర్తికావాల్సి ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆదిరెడ్డి వాసు అన్నారు. 345మంది స్పోర్ట్స్ మెన్లు బ్రాండ్ అంబాసిడర్లుగా వస్తున్నారని చెప్పడమే తప్ప అంబటి రాయుడు తప్ప ఎవరూ కనిపించలేదని ఆదిరెడ్డి వాసు చురకలంటి ంచారు. అంబటి రాయుడు కూడా అధికార పార్టీలో చెరబట్టి కన్పిస్తున్నారని వ్యాఖ్యానించారు. దానవాయిపేట పార్కు దగ్గర స్కేటింగ్, స్విమ్మింగ్ పూల్ వంటివన్నీ టీడీపీ హయాంలో చేసినవేనని ఆదిరెడ్డి శ్రీనివాస్ చెబుతూ మున్సిపల్ కాలనీ గ్రౌండ్ కూడా గుడా నిధులతో, కార్పొరేషన్ చేసిందన్నారు. పార్కుల్లో జిమ్ లు అన్నీ టీడీపీ హయాంలో పెట్టినవేనని ఆయన చెబుతూ వైసిపి హయాంలో ఒక్కటి కూడా చేయకుండా 100రోజుల్లో స్టేడియం కడతామని చెప్పిన మాటను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. నాగులచెరువు దగ్గర స్టేడియం కోసం నిధులు మంజూరై, కొన్ని పనులు చేపట్టినప్పటికీ ఈ ప్రభుత్వం ఆపేసిందని ఆయన విమర్శించారు. పుల్లెల గోపీచంద్ అకాడెమీ సహకారంతో క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడానికి టిడిపి హయాంలో నిర్ణయం తీసుకుని అనిల్ కుంబ్లే ను కూడా తీసుకొచ్చారని అయితే ఈ ప్రభుత్వం వచ్చాక దాన్ని పక్కన పడేశారని ఆయన అన్నారు.

## కనిగిరి సభను విజయవంతం చేయండి

- శ్రేణులకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపు

కనిగిరి (చైతన్యరథం): కనిగిరి సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా నేడు సాయంత్రం ప్రకాశంజిల్లా కనిగిరి పట్టణంలో జరిగే టీడీపీ అధినేత నారాచంద్రబాబునాయుడు బహిరంగ సభకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. నంద్యాల రోడ్డులోని లక్ష్మి డైరీ మిల్క్ ప్రాంగణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టీడీపీ ఇన్ ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తెలుగుదేశం పిలుస్తుంది రా... కదలిరా... అంటూ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా, కనిగిరి నుంచే ఎన్నికల శంఖారావం పూరించనున్నారని, రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన చేస్తున్న జగన్ సర్కార్ పతనం మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్లమెంట్ నాయకులు, బీసీ నాయకులు, కాపు నాయకులు, ఎస్సి నాయకులు, మైనార్టీ నాయకులు, మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# వైసీపీ బానిసల్లా పోలీసు వ్యవస్థ!




- డీఎస్పీ స్థాయి అధికారి వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడమా?
- వైసీపీ నాయకుడి ప్రాపకం కోసం అధికారులు ఇంతలా ఆరాట పడాలా?
- విధి నిర్వహణ బాధ్యత మరిచి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు
- ప్రత్తిపాడు ఘటనపై డీజీపీ సమాధానం చెప్పాలి
- పత్రికా సమావేశంలో డిమాండ్ చేసిన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బి. రామాంజనేయులు

ప్రత్తిపాడు (చైతన్యరథం) : కొంత మంది పోలీస్ అధికారులు ప్రభుత్వంలోని పెద్దల మెప్పు కోసం ప్రాకులాడటం దుర్మార్గమని, నూతన సంవత్సర వేడుకలు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తకు చెందిన పార్టీ కార్యాలయంలో జరుపుకోవడంతో పాటు కేక్ కట్ చేసి చిందులు వేస్తూ శుభాకాంక్షల పేరుతో తమ కర్తవ్యాలను మరిచిపోయి ప్రవర్తించడం దారుణమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బి. రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్‌కు నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో డీఎస్పీ స్థాయి నుంచి ఎస్సై స్థాయి అధికారులు విధులను పక్కనబెట్టి పాల్గొనడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సమన్వయకర్త ఏ చట్టం మేరకు పోలీసు అధికారులకు బాస్ అయ్యాడో చెప్పాలన్నారు. జనవరి 10వ తేదీ వరకు ఎన్నికల ప్రక్రియకు చెందిన నియమ నిబంధనలు అమలులో ఉండగా.. వాటిని తుంగలో తొక్కి ఎవరి ఆదేశాలతో పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్తను కలిసారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈ సంఘటనను పోలిసు శాఖ ఏ విధంగా సమర్థించుకుంటుందో ప్రజలకు వివరణ ఇవ్వాలన్నారు. ఇది పూర్తిగా సిసిఐ రూల్స్‌కి విరుద్ధమని, ఆ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని రామాంజనేయులు డిమాండ్ చేశారు. "సివిల్ సర్వెంట్స్ ఎవరైనా కావచ్చు... పబ్లిక్ కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటున్నారు. ప్రజలకు నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన పోలీసు అధికారులు ఈ రకంగా వ్యవహరించడం పోలీసుశాఖకే అవమానం. ఇటీవల పెదనందిపాడులో ఇదే సమన్వయకర్త పెన్షన్లు ఇచ్చాడు.. ఇతడేమన్నా ఎన్నికైన ఎమ్మెల్యేనా...? మండల ఎంపిడిఓ నిబంధనల మేరకు సమన్వయకర్తతో పెన్షన్లు పంపిణీ చేపించిందో ప్రజలకు సమాధానం చెప్పాలి. కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతిపాదుకు చెందిన 8 డివిజన్ కార్పొరేటర్ల సమావేశంలో ప్రత్తిపాడు సమన్వయకర్తను ఏ నిబంధనల మేరకు మేయర్ తన పక్కన కుర్చోపెట్టుకుంటాడు..? నిష్పక్షపాతంగా వ్యవహరిస్తానని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన మేయర్... వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. రేపు జరగబోయే ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయని ప్రజలు ఎలా నమ్మాలి...? ఈ సంఘటనలపై రాష్ట్ర ఎన్నికల అధికారి సమాధానం చెప్పి తద్వారా తీసుకోబోయే చర్యల ద్వారా ఎన్నికలు సజావుగా జరుగుతాయని తెలియజేసే బాధ్యత రాష్ట్ర ఎన్నికల అధికారిపై ఉందన్నారు. నాలుగున్నరేళ్లుగా పోలీసు వ్యవస్థ వైసీపీ బానిసల్లాగా వ్యవహరిస్తుందని ప్రతిపక్షాలు, ప్రజలు గగ్గోలుపెడుతున్నా.. డీజీపీ మాత్రం మేము నిష్పక్షపాతంగా ఉన్నామని చెప్పడం సిగ్గుచేటు." అని రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టీడీపీ ప్రభుత్వంతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

- సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అంటూ నమ్మించి జనం గొంతు కోశారు
- ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



మైలవరం (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధి, ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం ప్రభుత్వం హయంలోనే సాధ్యం అని, చంద్రబాబు ప్రకటించిన భవిష్యతు గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాల అమలు ప్రజలకు బంగారు భవిష్యత్‌ను అందిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామ పరిధిలో భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ లో ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలు వివరించడంతో పాటుగా ఒక్కొక్క కుంటుంబానికి అందించే లబ్ధి వివరించి డిజిటల్ కార్డు జారీ నిమిత్తం ఆయా కుటుంబాల వివరాల నమోదు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఒక్క ఛాన్స్ అంటూ నమ్మించి జనం గొంతు కోశారని ప్రజల ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబుని 52 రోజుల నుంచి జైలులో పెట్టి కుట్రపూరిత రాజకీయం చేసారని.. సంక్షేమ పథకాల పేరుతో ప్రజల్ని దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు వడ్లమూడి జగన్ మోహన్ రావు, నర్రా వాసు, రంగినేని నరేంద్ర, వడ్లమూడి చలపతిరావు నూతలపాటి వెంకటేశ్వరరావు (నారద) కొమ్మినేని రామారావు గోదపాటి పద్మ శేఖర్, ఇరుగులపాటి దిలీప్, నర్రా క్రాంతి శ్రీను నాయక్ సాధనాల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే బాబు రావాల్సిందే!

- వ్యవస్థల్ని విధ్వంసం చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేంటి?
- ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేద్దాం
- అభివృద్ధి బాంధవుడు చంద్రబాబును గెలిపించుకుందామన్న వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తవుతున్నప్పటికీ, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఇదీ అని చెప్పుకోలేని దుస్థితిలో జగన్ రెడ్డి ఉన్నారని తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్ ఛార్జి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేస్తూ ధరలు, పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో పేదల గొంతు నొక్కుతున్నాడు. ఇలాంటి జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమినపుడే రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ మేరకు పామర్రు టౌన్ 14వార్డ్ లో 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలను గురిం చి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. మహాశక్తితో ఇచ్చే ఆడబిడ్డ నిధి, చదువులకు అందించే ప్రోత్సా హకాలు, ఉచిత సిలిండర్లు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, అన్నదాత, బీసీ రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాల ద్వారా జరిగే మేలును గడపగడపనా వివరించారు. జగన్ రెడ్డి బటన్ నొక్కుడు పేరుతో పేదల్ని దగా చేశాడు. కానీ, చంద్రబాబు సంపద సృష్టించి పేదల్ని సంపన్నులుగా మార్చేందుకు ప్రణాళికలు రచించారని, సంపద సృష్టించగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు.

## ప్రజాగ్రహాన్ని తట్టుకోలేకనే... అధికారపార్టీకి వైసీపీ నేతల గుడ్ బై

- జగన్‌రెడ్డిని నమ్ముకుంటే భవిష్యత్తు అంధకారమేనని భావిస్తున్న నేతలు
- 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ప్రజాగ్రహాన్ని తట్టుకోలేకనే... అధికారపార్టీకి వైసీపీ నేతలు వరుసపెట్టి గుడ్ బై చెబుతున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందోనన్న భయంతోనే ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమేనని భావించిన పలువురు నేతలు ఇప్పటికే వైసీపీ నుంచి బయటకు వచ్చేశారని, రాబోయే రోజుల్లో వైసీపీ కేంద్ర కార్యాలయానికి టూలెట్ బోర్డు పెట్టుకోవడం ఖాయమని అన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడం... దాచుకోవడం తప్ప ఏం లేదన్నారు. జగన్ పాలన అభివృద్ధి నిల్... అరాచకం ఫుల్ అని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఏపీ పదేళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లేకపోవడం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపో వడం, నిత్యావసరాల ధరలు భారీగా పెరగడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులతో వేధించడం, బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలకు పాల్పడటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడటం వంటి చర్యలతో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్స్ ను వైసీపీ నేతలే కాలదన్నుకున్నారని అన్నారు. తన పాలనపై తనకే నమ్మకం లేకపోవడంతోనే ఆ పార్టీలోని నేతలకు జగన్ భరోసా ఇవ్వలేకపో తున్నారని, ఒక తప్పును కవర్ చేసుకోవడం కోసం అనేక తప్పులు చేస్తూ వైసీపీ నేతల్లో గందరగోళాన్ని సృష్టించారని అన్నారు. పనితీరు బాగులేదని వైసీపీ ఎమ్మెల్యేలను మార్చుతున్న జగన్... ముందుగా తన పనితీరు మార్చుకోవాలన్నారు. జగన్ కు ఓటమి భయం పట్టుకుందని ఆ కారణంచేతనే తాను ఓంటరనని, తన కుటుంబాన్ని రాజకీయంగా దూరం చేస్తున్నారని సెంటిమెంట్ డైలాగులు చెబుతూ జగన్ ప్రసంగించడం అతనిలోని బేలతనాన్ని బయటపెడుతుందన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా 2024 ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయవడం ఖాయమని, టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని జీ.వీ ఆంజనేయులు వెల్లడించారు.

## భావితరాలకు మార్గదర్శకుడు చంద్రబాబు



- కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, సింహాద్రి కనకాచారి

గుంటూరు (చైతన్యరథం): భావితరాలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకుడని, ఆయనతోనే నవ్యాంధ్రకు బంగారు భవిష్యత్తు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, జనసేన పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పరిశీలకులు సింహాద్రి కనకాచారిలు వ్యాఖ్యానించారు. గురువారం 49వ డివిజన్ అధ్యక్షుడు తెలగతోటి సుదీర్ అధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కలసి పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని కోరారు. వచ్చే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగడుతూనే తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ముందుకు సాగుదామన్నారు. ప్రతి కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తానని అధికారంలోకి రాకమునుపు జగనమోహనరెడ్డి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చాక కుటుంబంలో ఎంతమంది చదువుతున్నా ఒక్కరికే వర్తిస్తుందని మోసం చేయలేదా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రాగనే మహిళాశక్తి పేరుతో సూపర సిక్స్ పథకాలను అందిస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కు సతీష్,వినోద్,అనుపమ,పవన్ వెంకి, గుండాల శ్రీను, నిమ్మల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరు కోట్లతో మైలవరంలో కేశినేని నాని అభివృద్ధి పనులు

- పలుచోట్ల శంకుస్థాపనలు... బీటీ రహదారుల ప్రారంభం



మైలవరం (చైతన్యరథం): విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నాని తన పార్లమెంట్ పరిధిలోని మైలవరం నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రయాలకు శ్రీకారం చుట్టారు. రూ. 6 కోట్లతో చేపట్టిన ఈ పనులకు గురువారం శంకుస్థానలు చేశారు. రెడ్డిగూడెం మండలంలో రూ..2.95 కోట్లతో పూర్తిచేసిన బీటీ రహదారిని ప్రారంభించారు. అనంతరం కేశినేని నాని మాట్లాడుతూ... ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నిధులతో 5కిలోమీటర్ల పొడవునా ఈ రహదారిని నిర్మించామని, దశాబ్దాల నుండి ఈ రహదారి లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మా మండల పార్టీ నాయకులు ఈ సమస్యని నా దృష్టికి తీసుకు వచ్చిన తర్వాత కేంద్రం నిధులతో ఈ రహదారి నిర్మించడం జరిగిందని తెలిపారు. కొత్తరెడ్డిగూడెం నుండి కునపరాజు పర్వ రహదారి మార్గమధ్యంలో 3/245 కి.మీ మరియు 3/800 కి.మీ వద్ద రెండు వంతెనల నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. రూ. 314.28 లక్షల అంచనా వ్యయంతో రెండు వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, రహదారి నిర్మాణంతోపాటు ప్రజలకు అవసరమైన రెండు బ్రిడ్జ్ ల నిర్మాణం చేయించడంతో రెండు గ్రామాల మధ్య 20 కిలోమీటర్ల దూరం తగ్గి మండల హెడ్ క్వార్టర్ కు ప్రజల ప్రయాణం సులభతరమౌతుందన్నారు. అంతే కాకుండా 500 ఎకరాలకు పైగా పంట సాగు చేస్తున్న రైతులకి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అడిగిన వెంటనే కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తున్న ఎంపీ కేశినేని నానికి ఆయా గ్రామ ప్రజలు పెద్దఎత్తున సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) , ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ బాబు, జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, దొండపాటి రాము,అశోక్ రెడ్డి, సురేష్ రెడ్డి, రాయల లీల ప్రసాద్, రాజగోపాల్, మైక్ బాబురావు , పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మితిమీరుతున్న వైసీపీ ఇన్‌ఛార్జుల అరాచకాలు

- రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ ఇలాంటి విపరీత పరిణామాలు చూడలేదు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): అడ్డదారుల్లో అధికార దర్పం ప్రదర్శిస్తున్న వైకాపా నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల అరాచకాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ ఎలాంటి విపరీత పరిణామాలు చూడలేని, అధికారులు ప్రొటోకాల్, నిబంధనలు పక్కనపెట్టి వైకాపా సమన్వయకర్తల పాలేరుల్లా మారారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొద్దిరోజులుగా అనేక నియోజకవర్గాల్లో వైకాపా సమన్వయకర్తల కేంద్రంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన నిప్పులు చెరిగారు. వాళ్ల ఏ హెూదా, ఏ అధికారంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షలు నిర్వహిస్తున్నారు? కీలక సమావేశాలకెలా హాజరవుతున్నారు? అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభాలు, చివరకు సంక్షేమ పథకాల పంపిణీలోనూ వైకాపా సమన్వయకర్తల హవానే కనిపిస్తుండడానికి సమాధానం ఎవరని ప్రశ్నించారు ప్రత్తిపాటి. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఒక దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసింది కాక, నేనే చంపాను అని చెప్పిన వ్యక్తికి పూల బొకేలు ఇచ్చి, వంగివంగి సెల్యూట్‌లు కొట్టడానికి పోలీసులకు సిగ్గుండాలన్నారు. అలాంటి వ్యక్తిని ముఖ్యమంత్రి సభల్లో ముందు వరసల్లో కూర్చోబెట్టి ఏ సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. జిల్లాల్లో కలెక్టరేట్లు, మున్సిపల్ కార్యాలయాలు ఇలా ఎక్కడ చూసినా వైకాపా సమన్వయకర్తల రాజ్యమే కనిపిస్తోందని ధ్వజమెత్తారు ప్రత్తిపాటి. వైకాపా నేతల తీరులో రాజకీయ ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తోన్నా అధికారులు మరీ ఇంతగా ఎందుకు సాగిలపడి వారికి వత్తాసు పలుకుతున్నారని నిలదీశారు. ప్రొటోకాల్ లేని వ్యక్తుల్ని అధికారిక సమావేశాలకు అనుమతించకూడదు, ఎన్నికల తరుణంలో అలాంటి వారిని మరింత దూరం పెట్టాలి, అలాంటిది నిబంధనలకు పాతరేసి వైకాపా సమన్వయకర్తలే ప్రభుత్వం అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు ప్రత్తిపాటి. వైకాపా సమన్వయకర్తలతో నేరుగా ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తుంటే అక్కడి అధికార పార్టీ సిట్టింగ్‌లే నోరు వెళ్లబెట్టాల్సి వస్తోందని ఎద్దేవా చేశారు. కలెక్టర్లు కూడా వైకాపా నేతల ముందు చేతులు కట్టుకుని కూర్చునే దుస్థితిని నేను ఎక్కడా చూడలేదన్నారు ప్రత్తిపాటి. వైకాపా సమన్వయకర్తలకు సలామ్ చేసే మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ వ్యవస్థ ఉన్నప్పుడు ఎన్నికలు ఏ విధంగా నిష్పక్షపాతంగా జరుగుతాయని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళు తున్నామని వెల్లడించారు. సివిల్ కండక్ట్ కోడ్ కిందకు వస్తుంది కాబట్టి సీఎస్, డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఈ వారం రోజుల్లో జరిగిన పరిణామాలపై ఏం చర్యలు తీసుకుంటారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ఇన్‌ఛార్జు అంతా శంకరగిరి మాన్యాలు పట్టిపోవడం ఖాయమని, తర్వాత అధికారుల పరిస్థితేంటో ఆలోచించుకోవాలని హెచ్చరించారు. గత 10 రోజుల నుంచి అంగన్‌వాడీలు ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయమనే అంగన్‌వాడీలు అడుగుతున్నారని.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అలవికాని హామీలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు.

## భూమి హక్కుల యాజమాన్య చట్టాన్ని రద్దు చేయాలి



- ఇంటూరి నాగేశ్వరరావును కలిసిన న్యాయవాదులు

కందుకూరు (చైతన్యరథం): భూమి హక్కుల యాజమాన్య చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కందుకూరులోని పలువురు న్యాయవాదులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి మద్దతు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూమి హక్కుల యాజమాన్య చట్టం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల ఆస్తులపై పూర్తి అధికారం ప్రభుత్వానికి ఉండేలా కొత్తగా చట్టం తెచ్చారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనివల్ల రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయి, ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్తులకు సంబంధించిన వివాదాలను స్థానిక కోర్టులు, రెవిన్యూ కోర్టుల ద్వారా ఇప్పటిదాకా పరిష్కరించుకుంటున్నారని చెప్పారు. అయితే ఇప్పుడు ఆస్తులు, భద్రత విషయాన్ని న్యాయస్థానాల పరిధి నుంచి తొలగించి, రాష్ట్ర ప్రభుత్వానికి కట్టబెట్టేలా చట్టం తెచ్చారని విమర్శించారు. రాజకీయంగా, ఆర్థికంగా పలుకుబడి ఉన్న వారి చేతిలో , అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా మోసపోయే ప్రమాదం ఉందని, చివరకు తమ ఆస్తులు కూడా కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి హక్కుల యాజమాన్య చట్టం అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, చట్టాన్ని రద్దు చేసేలా తమకు మద్దతు ఇవ్వాలని న్యాయవాదులు ఇంటూరి నాగేశ్వరరావును కోరారు. నాగేశ్వరరావు బదులిస్తూ, చట్టం విషయాన్ని తమ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్రం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మల్లికార్జునరావు, సెక్రెటరీ ఎస్.పవన్ కుమార్, న్యాయవాదులు బెజవాడ కృష్ణయ్య, వలేటి శ్రీధర్ నాయుడు, చిడిపోతు హరికృష్ణ, బి.వి మురళీకృష్ణ, కే. మల్లికార్జునరావు, బి. వెంకటేశ్వర్లు, పి.సంపత్ కుమార్, పి.రాఘవేంద్రరావు, ఎస్.కె షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


రా .. కదలి రా !!
THINK TANK
5 జనవరి 2024
కనిగిరి
7 జనవరి 2024
తిరువూరు
ఆచంట
9 జనవరి 2024
వెంకటగిరి
ఆళ్లగడ్డ
10 జనవరి 2024
బొబ్బిలి
తుని
18 జనవరి 2024
గుడివాడ
19 జనవరి 2024
GD నెల్లూరు
కమలాపురం
20 జనవరి 2024
అరకు వ్యాలీ
మండపేట
24 జనవరి 2024
పీలేరు
ఉర్వకొండ
25 జనవరి 2024
కోవూరు
పత్తికొండ
27 జనవరి 2024
గోపాలపురం
పొన్నూరు
28 జనవరి 2024
మాడుగుల
టెక్కలి
29 జనవరి 2024
ఉంగుటూరు
చీరాల